4 పేజీలు 7 నయాపైసలు ANDHRA JANATHA

200169

HYDERABAD REGD. NO. H. 634

ఆంధ్రజనత

హైద్రాబాద్, శనివారం 12-12-1959

సంపాదకుడు: కె. యస్. సుబ్రహ్మణ్యం

సంపుటి 5 సంచిక 168

బొంబాయి అసెంబ్లీలో అల్లరి

బొంబాయి, డిసెంబర్ 11

డాంగ్స్ జిల్లా విషయంలో సంయుక్త మహారాష్ట్ర సమితి సభ్యుడు తీర్మానం ప్రతిపాదించిన సందర్భంలో బొంబాయి అసెంబ్లీలో అల్లరిచెలరేగింది. సుమారు అరగంట పాటు సభలోఅరాచకం ప్రబలడం వల్ల స్పీకర్ గత్యంతరం లేక సభను వాయిదా వేశారు.

ప్రధానులు : నెహ్రూ

న్యూఢిల్లీ, డిసెంబర్ 11

[illegible] అన్నారు

[illegible] ఉండటం వల్ల [illegible] మాట్లాడేటప్పుడు, తొందర పడకుండా సభవారికి తెలుసునని అన్నారు.

([illegible] గౌరవ పట్టప్రదానం చేయటానికి గాను ప్రత్యేకంగా జరిగిన ఢిల్లీ విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో శ్రీ నెహ్రూ నేటి ఉదయం పాల్గొన్నారు)

రైతులు శాస్త్రీయ సేద్య విధానాలను అనుసరించడం అవసరం

రాష్ట్రపతి ప్రసాద్ ఉద్బోధ

ప్రపంచవ్యవసాయప్రదర్శనకు ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, డిసెంబర్ 11

గతానుభవం విలువైనదైనా దానితో సంతృప్తిపడి ఊరుకొనరాదనీ, ఆధునిక శాస్త్రీయ పద్ధతులను వ్యవసాయ రంగంలో ప్రవేశపెట్టాలనీ, దేశంలోని వనరులను వినియోగించి అవసరాలను తీర్చడానికి నవీన పద్ధతులను అనుసరించాలనీ భారత రైతులను రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ నేడు ఉద్బోధించారు. ప్రపంచ ఆహార ప్రదర్శనానికి నేడిక్కడ ప్రారంభోత్సవం చేస్తూ ఆయన పైవిధంగా అన్నారు.

ఈ ప్రదర్శనంలో 14 దేశాలు, రెండు అన్నారు. అంతర్జాతీయ సంస్థలు, దేశంలోని అన్ని రాష్ట్రాలు, ప్రైవేటు సంస్థలు పాల్గొన్నాయి. ఈ ప్రారంభోత్సవానికి అమెరికా అధ్యక్షుడు ఐసెన్ హోవర్, ప్రధాని నెహ్రూ, ఉప రాష్ట్రపతి రాధాకృష్ణ, మంత్రి మండలి సభ్యులు, దౌత్య ప్రతినిధులు, అనేక మంది వ్యవసాయ రైతులు, ప్రజలు హాజరైనారు.

భారతీయులు ఇతర దేశాల వ్యవసాయ విధానాలను గురించి తెలుసుకోవాలనీ, ఈ సందర్భంలో ఇక్కడకు వచ్చిన విదేశీయులు కూడా భారత వ్యవసాయ విధానాలను విమర్శనాదృష్టితో పరిశీలించి ఆ విజ్ఞానాన్ని వ్యవసాయాభివృద్ధికి వినియోగించాలనీ రాష్ట్రపతి విజ్ఞప్తి చేశారు.

ఉపన్యాస వేదికపై ఆసీనులైన అమెరికా అధ్యక్షుని విషయం ప్రస్తావించి, ఆయనకు వ్యవసాయంపట్ల అభిరుచిఎక్కువని తనకు తెలిసిందనీ, ఈ ప్రదర్శనంలో అమెరికా విభాగానికి ఆయన స్వయంగా ప్రారంభోత్సవం చెయ్యడానికి రావడమే ఆయన అభిరుచికి తార్కాణమనీ రాష్ట్రపతి ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనాన్ని ఏర్పాటు చెయ్యడం చాలా సంతోషకరమైన విషయమనీ, ఈ ప్రదర్శన వల్ల భారత రైతులు వ్యవసాయంలో విదేశీయులనుసరిస్తున్న అభివృద్ధికరమైన ఆధునిక విధానాలను ప్రత్యక్షంగా తెలుసుకొనడానికి అవకాశం కలుగుతుందనీ, ఈ ప్రదర్శనంవల్ల భారతదేశం వ్యవసాయం, గ్రామ పరిశ్రమలు, సామాజికాభివృద్ధి మొదలైన విషయాలలో అనుసరిస్తున్న విధానాలను విదేశాల విధానాలతో పోల్చి చూచుకొనడానికి అవకాశం కలుగుతుందనీ ఆయన అన్నారు.

రైతుల ప్రతినిధి సంస్థ ఐన భారత కృషక్ సమాజ్ ఈ ప్రదర్శనాన్ని ఏర్పాటు చెయ్యడం అభినందనీయమనీ, ఈ సంస్థను స్థాపించి 5 సంవత్సరాలు మాత్రమే అయినా బాగావిస్తరించి రైతులకు సేవచేస్తున్నదనీ ఆయన అన్నారు. ఈ సంస్థ కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు, ఇతర సంబంధ సంస్థలు మొదలైనవాటి సహాయ సహకారాలనేకాక, విదేశ ప్రభుత్వాల సహకారాన్నికూడా పొందగలిగిందనీ ఆయన అన్నారు.

ఈ ప్రదర్శనలో వివిధ దేశాల విభాగాలు ఉన్నాయనీ, ఆ దేశాలు ఉత్పత్తి విధానంలో అనుసరిస్తున్న ఆధునిక పద్ధతులను, ఆహారాన్ని నిల్వచేసే నూతన పద్ధతులు మొదలైన విషయాలను తెలుసుకొనడానికి ఈ ప్రదర్శన వల్ల అవకాశం కల్గిందనీ ఆయన అన్నారు.

ఈ సందర్భంలో అమెరికా అధ్యక్షుడు ఐసెన్ హోవర్ మన మధ్య ఉండడం సంతోషకరమనీ, వ్యవసాయోత్పత్తి విషయంలో కూడా అమెరికా ప్రముఖ స్థానాన్ని వహిస్తున్నదనీ రాష్ట్రపతి అన్నారు.

ఇంతభారీఎత్తున చెయ్యబడినఏర్పాట్లు ఐసెన్ హోవర్ వంటి ప్రముఖ వ్యక్తి ప్రారంభించడం, జరిగిన ఈ ప్రదర్శనం భారతదేశంలో జరగడం ఎంతో సముచితంగా ఉందని ఆయన అన్నారు.

అధ్యక్షుడు ఐసెన్ హోవర్ నేడు రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్‌తో పాటు సాంప్రదాయకమైన రాజ లాంఛనాలతో ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనానికి వెళ్ళారు.

ఉభయ దేశాల అధ్యక్షులు హైద్రాబాద్ భవనం వరకు కాడిలాక్ కారులో వెళ్ళారు. హైద్రాబాద్ భవనం వద్దే ఇద్దరు అధ్యక్షులూ అరుగుర్రాలు కట్టిన రాజ శకటంలో ఆసీనులైనారు. హైద్రాబాద్ భవనం వద్ద గుమి కూడిన వేలాది ప్రజలు జయ జయ ధ్వానాలు చేసారు.

ప్రధాని ప్రసంగం

మానవాళిని అభివృద్ధి చెయ్యాలన్న మానవుల ప్రగాఢమైన కోరిక దృష్ట్యా ఆలోచిస్తే, మానవుల ఆలోచనలలోని విభిన్నత్వానికి ప్రజలు భావించేటంత ప్రాధాన్యత లేదని ప్రధాని నెహ్రూ ప్రపంచ వ్యవసాయ ప్రదర్శన ప్రారంభోత్సవ సందర్భంలో నేడిక్కడ అన్నారు. సిద్ధాంతాలలోనూ, ఆలో

(మిగతా 4వ పేజీలో)

అమెరికా అధ్యక్షుడు ఐసెన్ హోవర్ గత బుధవారం నాడు న్యూఢిల్లీ వచ్చినప్పుడు పాలం విమానాశ్రయంలో ఆయనకు అపూర్వ స్వాగతం ఇవ్వబడింది. పై చిత్రంలో ఐసెన్ హోవర్‌తో పాటు రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్, శ్రీమతి ఇందిరా గాంధీ, ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ, ప్రధాని నెహ్రూను చూడవచ్చు

సైనిక సహాయం కోరదలచుకోలేదు

ఐసెన్ హోవర్‌తో చర్చలపై ప్రధాని నెహ్రూ స్పష్టీకరణ

న్యూయార్క్, డిసెంబర్ 11

ప్రస్తుత పరిస్థితులలో చైనా దురాక్రమణను ఎదుర్కొటానికి అమెరికా సహాయాన్ని కోరదలచుకోలేదని ప్రధాని నెహ్రూ నిన్నరాత్రి అన్నారు.

అధ్యక్షుడు ఐసెన్ హోవర్ [illegible] కొద్ది సేపు ముందు ఢిల్లీలో [illegible] బ్రాడ్ కాస్టింగ్ కంపెనీ [illegible] ఇచ్చిన ఒక ఇంటర్ వ్యూలో ప్రధాని పై విధంగా అన్నారు. [illegible] వ్యూను టెలిఫోన్ ద్వారా [illegible] ప్రసారం చేశారు. ఈ టెలిఫోన్ [illegible] ఐసెన్ హోవర్ [illegible] లతో కలసి ప్రసారం చేశారు.

చైనా దురాక్రమణ [illegible] అమెరికా సహాయాన్ని స్వీకరిస్తారా అన్న ప్రశ్నకు శ్రీ నెహ్రూ ఇలా సమాధానమిచ్చారు: "నేను సహాయం కోరను. పరిస్థితులలో [illegible] జరుగుతుంది. దీనే విషయంలో నేనెప్పుడూ నమ్మకంగా ఉండజాలరు. కాబట్టి [illegible] ఉన్న పరిస్థితి

(మిగతా 4వ పేజీలో)

అక్రమం పన్ను చట్టం సవరణ

గెజిట్‌లో బిల్లు ప్రకటన

హైద్రాబాద్, డిసెంబర్ 11

వ్యాపారస్తుల దుకాణాలలో ధనాన్ని తనిఖీచేసేమిత్తం సేల్స్ టాక్స్ అధికారులకు అధికారం కలిగే టట్లు అక్రమం పన్ను చట్టాన్ని సవరించటానికి ఉద్దేశించిన ఒక బిల్లును నేడు అసాధారణ గెజిట్‌లో ప్రకటించారు.

కార్యాలయాలను, దుకాణాలను, ఇతర వ్యాపారస్థలాలను తనిఖీ చేయటానికి, పద్దుపుస్తకాలను, ఇతర పత్రాలను పరిశీలించటానికి అధికారులకు ఇదివరకే అధికారం ఉన్నది.

అధికార అంచనాలనెల్లుబడిని ప్రశ్నించేవ్యవహారాలను కోర్టు పరిష్కారాలకు వెళ్ళకుండా కూడా బిల్లులో అవకాశం కల్పించారు.

సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పులను పురస్కరించుకుని చట్టానికి అనేక సవరణలను తల పెట్టారు.

మహాత్మా గాంధీ సోదరి మృతి

రాజకోట్, డిసెంబర్ 11

మహాత్మా గాంధీ అక్క శ్రీమతి తరిలియత్ చెక్ ఈరోజు ఉదయం ఇక్కడ తమ పూర్వీకుల గృహంలో మృతి నొందినది. ఆమె వయస్సు 98 సంవత్సరాలు.

[illegible] ఆమె మరణ [illegible] ఆమె [illegible] కనిపించినది. [illegible] ఉపద్రవం పరిస్థితి హఠాత్తు విషమించినది. మరణ సమయానికి ఆమె సన్నిహిత బంధువులంతా అక్కడే ఉన్నారు.

కోరం లేక పార్లమెంట్ ఉభయ సభలు వాయిదా

న్యూఢిల్లీ, డిసెంబర్ 11

పార్లమెంట్ సభ్యులు పెక్కుమంది ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనం ప్రారంభోత్సవానికి వెళ్ళడం కారణంగా కోరం లేక నేడు సాయంత్రం పార్లమెంట్ ఉభయ సభలు వాయిదా పడినవి.

కరంసింగ్ పట్ల చైనీస్ దుష్ప్రవర్తన

త్వరలో లోక్‌సభలో ప్రధాని నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 11

లడక్ సరిహద్దు సంఘటనలో ఖైదీలుగా పట్టుబడిన శ్రీ కరంసింగ్, తదితర పోలీసుల పట్ల చైనీయుల ప్రవర్తనను గూర్చి శ్రీ కరంసింగ్ వాంగ్మూలాన్ని పురస్కరించుకుని త్వరలో లోక్ సభలో ఒక ప్రకటన చేయగలనని ప్రధాని నెహ్రూ నేడు వాగ్దానం చేసారు.

కొందరు ప్రతిపక్ష సభ్యులు, భారత పోలీసుల పట్ల చైనీస్ ప్రవర్తనను గూర్చి ప్రస్తావించిన మీదట లోక్‌సభలో శ్రీ నెహ్రూ పై విధంగా వాగ్దానం చేసారు.

చైనీస్ ప్రవర్తనపై పి. ఎస్. పి. సభ్యు డొకరు ప్రతిపాదించిన వాయిదా తీర్మానాన్ని స్పీకర్ త్రోసివేసారు.

శ్రీ కరంసింగ్ నుంచి పది నిమిషాలక్రిందటే పూర్తివర్తమానం వచ్చినదనీ, ఇంకా దానిని పూర్తిగా తాను చూడలేదనీ శ్రీ నెహ్రూ అన్నారు.

శ్రీ కరంసింగ్ వర్తమానాన్ని బట్టి చైనీస్ చాలా చెడ్డగా, ఘోరంగా ప్రవర్తించారనే అభిప్రాయం కలిగినదని ఆయన అన్నారు.

కరంసింగ్ పంపిన లేఖను పూర్తిగా పరిశీలించిన అనంతరం చైనాకు సంబంధించినంత మట్టుకు అవసరమైన చర్యలను గైకొనగలమని ఆయన హామీ యిచ్చారు.

లోగడ స్వల్పవ్యవధి ప్రశ్నకు సమాధాన మిచ్చినప్పుడు ప్రభుత్వం వద్ద కరంసింగ్ ఇచ్చిన పూర్తి వివరాలు లేవని ఆయన అన్నారు.

పత్రికలలో కరంసింగ్‌కు సంబంధించిన వార్తలు తాను చూడలేదనీ, అవి ఒక్కొకసారి నిజం కాక పోవచ్చునని ఆయన అన్నారు.

శ్రీనగర్ లోనో, జమ్ము లోనో అనధికారికంగా కొన్ని విషయాలు బైటపడటం వల్ల ఇలాంటి వార్తలు వస్తుంటాయనీ, ఐతే వార్తఅంతా నిజం కావపోవచ్చుననీ ఆయన వివరించారు.

నిన్నటి దినం ఈ విషయమై ప్రస్తావన జరిగినప్పుడు ప్రభుత్వం తృప్తికరమైన సమాధానం యివ్వలేదని ప్రజా సోషలిస్టు సభ్యుడు శ్రీ రాం సుభాగ్ సింగ్ అన్నారు. ప్రభుత్వం యిచ్చిన సమాధానాన్ని బట్టి చైనీస్ మన పోలీసుల పట్ల ఉదారంగా ప్రవర్తించినట్లు అభిప్రాయం కలిగిందనీ, అయితే పత్రికలలో వచ్చిన వార్తలు యిందుకు భిన్నంగా ఉన్నాయనీ ఆయనఅన్నారు. కరంసింగ్‌ను చైనీస్ తీవ్రంగా కొట్టినట్లు, రెండు రాత్రులు మంచుపై నడిపించినట్లు, రెండు రోజులు ఆయనకు

(మిగతా 4వ పేజీలో)

ఉద్యోగుల ప్రమోషన్

ప్రభుత్వ విధానం గురించి అసెంబ్లీలో ముఖ్యమంత్రి వివరణ

హైద్రాబాద్, డిసెంబర్ 11

సెక్రటేరియట్‌లోను, వివిధ శాఖాధిపతుల కార్యాలయాలలోను గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగుల ప్రమోషన్ విషయంలో ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల ఉద్యోగుల మధ్య 2: 1 దామాయిషా పద్ధతిని ప్రభుత్వం అనుసరిస్తున్నట్లు అసెంబ్లీలో వేమయ్య ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి తెలియ పరిచారు.

జిల్లా వైద్య శాఖాధికారులు, డిప్యూటీ కలెక్టర్లు, ఫారెస్టు రేంజర్లు విషయంలోను, వివిధ ప్రభుత్వ శాఖాధిపతుల కార్యాలయాలలోను, సెక్రటేరియట్ లోను ప్రమోషన్ల విషయంలో, ఈ సూత్రాన్ని అక్షరాల పాటించడం జరగదనీ, రివర్టయిన ఆంధ్ర ప్రొబేషనర్లు ప్రమోషన్ కావలసిన సందర్భాలలోనే యీ సూత్రం పాటించబడుతుందనీ ముఖ్య మంత్రి అన్నారు.

ఇండియాకు అత్యధిక ఆర్థిక సహాయం

ఐక్యరాజ్య సమితి ప్రత్యేక నిధి నుంచి మంజూరు

యునైటెడ్ నేషన్స్, డిసెంబర్ 10

యునైటెడ్ నేషన్స్ ప్రత్యేక నిధి నుండి మూడు ఇండియా ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం యివ్వడానికి నిన్న నిశ్చయమైనది.

దుర్గాపూర్ లో నెలకొల్పే మెకానికల్ ఇంజనీరింగ్ పరిశోధనా కేంద్రానికి 7,07,600 డాలర్లు, బెంగుళూర్, భోపాల్ పట్టణాలలో నెలకొల్పే విద్యుచ్ఛక్తి ఇంజనీరింగ్ పరిశోధనా కేంద్రాలకు 19,58,800 డాలర్లు, కలకత్తా, మద్రాసీ, కాన్పూర్ పట్టణాలలో మూడు ప్రాంతీయ కార్మిక పరిశోధనా సంస్థలను నెలకొల్పడానికి 3,51,400 డాలర్లు సహాయం ఇండియాకు లభించనున్నది. ఈ సంవత్సరం ఇంత పెద్ద మొత్తం ఇంకో దేశానికి మంజూరు చెయ్యలేదు.

గత సంవత్సరం ఏర్పాటైన ఈ ప్రత్యేక సహాయనిధికి 260 లక్షల డాలర్లు సహాయం వాగ్దానంగా రాగా ఇంతవరకు 120 లక్షల డాలర్ల సహాయం మాత్రమే జరిగింది. ఈ నిధి పరిపాలకవర్గంలో 18 దేశాలకు సభ్యత్వం ఉన్నది.

వనస్పతి నూనెలను అతిగా వాడితే గుండె జబ్బు?

న్యూఢిల్లీ, డిసెంబర్ 11

వనస్పతి నూనె, కొవ్వు పదార్థాలను అతిగా ఉపయోగించటానికీ హృద్రోగాలకు ఏదో సంబంధం ఉన్నదని నిపుణులు అభిప్రాయ పడుతున్నట్లు కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ కరమార్కర్ నేడు లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు.

వనస్పతి నూనెల కంటె తాజా నూనెలు మంచివని ఆయన అన్నారు. అవకాశం ఉంటే వనస్పతి నూనెల కంటె తాజానూనెలను వాడటం మంచిదనీ, అయితే వనస్పతి నూనెలను నిషేధించాలని దీనికి అర్థంకాదనీ ఆయన వివరించారు.

వనస్పతి నూనెల వినియోగం ఫలితాలపై భారత పరిశోధన మండలి అధ్వర్యాన పరిశోధనలు జరిగాయనీ, వనస్పతి నూనెలు కూడా మామూలు నూనెల మాదిరిగా అరుగుతాయనీ వనస్పతినూనెల్లోవిటమిన్ ఏ ఎక్కువగా ఉంటుందనీ ఆయన తెలియ జేసారు

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యవర్గం

ఖమ్మం, డిసెంబర్ 11

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యవర్గం ఈ దిగువ సభ్యులతో ఏర్పడినది. అధ్యక్షుడు: శ్రీ శీలం సిదారెడ్డి, ఉపాధ్యక్షులు: శ్రీయుతులు పెండ్యాల సత్యనారాయణరావు, కె. సుదర్శనం, ప్రధాన కార్యదర్శులు: శ్రీయుతులు హీరాలాల్ మోరియా, తోటకూర వెంకటప్పయ్య, కోశాధిపతి శ్రీ ఎం. వి.ఎల్. నరసింహారావు.

నోబుల్ బహుమతుల ప్రదానం

స్టాక్‌హోం, డిసెంబర్ 10

వలుగురు అమెరికన్ శాస్త్రజ్ఞులు, ఒక ఫ్రెంచి ప్రొఫెసర్, ఒక ఇటాలియన్ గేయకవికి నేడు ఇక్కడ 1959 నోబుల్ బహుమతుల ప్రదానం జరిగింది. చక్కగా అలంకరింపబడిన స్టాక్‌హోంటౌన్‌హాల్‌లో రెండు వేల మంది ప్రత్యేకాహుతుల సమక్షాన, స్వీడన్ రాజు గుస్టావ్ యీ బహుమతుల ప్రదానం చేశారు

అనుక్రమతమైన నోబుల్ బహుమతి పత్రాన్ని, బంగారు పతకాన్ని యిచ్చి, ఒక్కొక్కరికి 15,219 స్టెర్లింగులు (సుమారు రెండున్నర లక్షల రూపాయలు) చెక్కును స్వీడన్ రాజు సమర్పించారు. బహుమతుల అనంతరం 'నోబుల్ ప్రయిజ్ విందు'లో ఏడు వందల మంది పాల్గొన్నారు.

మందుల విషయంలో నోబుల్ బహుమతిని అమెరికన్ అధ్యాపకులు సెవెరో ఓచో, ఆర్థర్ కోర్నెబర్గులకు సమానంగా పంచి యిచ్చారు. ఫిజిక్స్‌లో బహుమతిని ఇద్దరు అమెరికన్ ప్రొఫెసర్లు ఓవెన్ ఛాంబర్లేన్, ఎమిలియో సెగ్రే గారలు పంచుకున్నారు. రసాయన శాస్త్రంలో బహుమతిని చెకోస్లోవేకియా అధ్యాపకులు జారస్‌లావ్ హెరోవస్కీకి, గేయ కవిత్వంలో బహుమతి సీనార్ సాల్వటోర్ క్వాసిమోడోకు యివ్వబడినాయి.

ఐసెన్ హోవర్‌పై పుష్ప వర్షం

న్యూఢిల్లీ డిసెంబర్ 11

నేటి ఉదయం అధ్యక్షుడు ఐసెన్ హోవర్ ఢిల్లీవిశ్వవిద్యాలయం గౌరవ పట్టాన్ని స్వీకరించడానికి వెళ్ళిన సందర్భంలో ఆయనపై ప్రజలు పుష్పవర్షాన్ని కురిపించారు.

రోడ్డు కిరువైపులా బారులు తీరి ఉన్న జనసమూహం నుంచి ఆయన కారు వెడుతున్నప్పుడు నేలాదిపువ్వులు దండలు ఆయనపై విసరబడ్డాయి. విశ్వవిద్యాలయం వద్ద ఆయన దిగినప్పుడు ఆయన తలపైనా, బట్టలమీదా పువ్వుల రేకలు ఎక్కువగా కన్పించాయి. దాంట్లో ఆయన చరిత్రాత్మకమైన ఎర్రకోటను, జుమ్మామసీదును చూడగలిగారు. కాశ్మీర్ గేటు [illegible] లోపలి బంగి పువ్వులను విపరీతంగా [illegible] వల్ల అరోడ్డంతా బంతి [illegible] తివాసీ లాగున కన్పించింది. ఆయనన "శాంతిదూత" అని వివరించే అట్టలు దారిపొడుగునా వ్రేలాడ కట్టబడ్డాయి

నేడే చూడండి! నేడు 3 ఆటలు

జెమినీ సర్కస్

(ప్రపంచ ప్రసిద్ధి గాంచిన) మ్యూజియం పార్కులో, హైద్రాబాద్, ఫోన్: 5723

[illegible]



నేడు, రేపు 3 ప్రదర్శనలు: 3-30, 6-30, 9-30

[illegible]

రాయల్ గాండ్ [illegible] డబుల్ సర్కస్ [illegible]

[illegible] మ॥ 2-40కు బయలు దేరుతుంది.

వికారినామ సంవత్సరం
శనివారము, డిసెంబర్ 12, 1959
మార్గశిర శుద్ధ త్రయోదశి
త్రయోదశి తె॥ 4-49
భరణి సా॥ 5-2
వర్జ్యం తె॥ 6-14 మొ॥

ఆంధ్రజనత

టెలిఫోన్ నెంబరు : 4950

శనివారం, డిసెంబర్ 12, 1959

విద్యార్థుల అక్రమ ప్రవర్తన

అంతర్విశ్వ విద్యాలయ యువ జనోత్సవాలలో పాల్గొనటానికి వీలుగా సెలవులు ఇవ్వనందుకు, ఉత్సవాల సందర్భంలో ఏర్పాటు చేయబడిన వినోద కార్యక్రమాలలో ఉచితంగా పాల్గొనటానికి అవకాశం ఇవ్వనందుకు నిరసనగా మైసూర్, బెంగుళూర్ నగరాలలో విద్యార్థులు దౌర్జన్య చర్యలకు పూనుకోవటం, పోలీసులు కాల్పులు జరపవలసిన పరిస్థితి ఏర్పడటం విచారకరమైన విషయం.

అయితే మన దేశంలో విద్యార్థులు ఇలాటి క్రమశిక్షణారహిత చర్యలకు పాల్పడటం ఇది మొదటి సారి కాదు. క్రమశిక్షణ, నిబంధనలకు కట్టుబడి ఉండటం మానివేసి అన్నీ తాము కోరినట్లుగా జరగాలనే మనస్తత్వం విద్యార్థులలో నానాటికీ పెరిగిపోతున్నది. కొన్ని నెలల క్రితం అన్నామలై, బెనారస్ విశ్వ విద్యాలయాలలో విద్యార్థుల ప్రవర్తన, ఇటీవల ఢిల్లీలో రైళ్ళను నిల్పివేస్తూ ఇతర ప్రయాణీకులకు అక్కడివిద్యార్థులు కలిగించిన అసౌకర్యం ఈ విషయాన్నే స్పష్టపరుస్తున్నాయి. వారం రోజుల క్రితం ఎం. ఎ. తరగతిలో ఒక విద్యార్థికి ప్రవేశం ఇప్పించటానికి అలహాబాద్ యూనివర్శిటీ విద్యార్థులు అధికారులపై ఒత్తిడి చేయటం, దానికి నిర్వాహక మండలి తలఒగ్గటం, నిరసనగా వైస్‌ఛాన్సెలర్ రాజీనామా ఇవ్వటం, స్నాతకోత్సవం వాయిదా పడటం జరిగినది. లక్నో యూనివర్శిటీలో ఒక అధ్యాపకుడు అక్రమంగా ప్రవర్తించాడని ఆరోపించి, ఆయనపై చర్యతీసుకోవాలని కోరుతూ విద్యార్థులు ప్రారంభించిన ఉద్యమాన్ని పురస్కరించుకొని గత గురువారం నాడు యూనివర్శిటీని నిరవధికంగా మూసి వేయాలని అధికారులు నిర్ణయించారు. ఈ సంఘటనలన్నీ చూస్తుంటే మన విద్యార్థి లోకం నానాటికి ఎంత అధోగతి పాలవుతున్నదో స్పష్టమౌతుంది.

ప్రతి చిన్న విషయానికి హర్తాళ్ళు చేయటం, ప్రదర్శనలు జరపటం, చివరకు దౌర్జన్య చర్యలకు సైతం పూనుకోవటం నేటి విద్యార్థులకు అలవాటుగా మారిపోయింది. అలరియోత్సవాలు, అనుదినం [illegible] ఒక చోట ఉపాధ్యాయులు [illegible] కారణో, అవసరమైనవరాలు లేవనో, రైళ్ళలో, బస్సులలో ఉచితంగా ప్రయాణం చేయనివ్వటం లేదనో ఏదో ఒక కారణాన్ని పురస్కరించుకొని [illegible] హర్తాళ్ళు జరుపుతున్నట్లు వార్తలు వినవస్తున్నాయి. తుదకు సినిమాలలో సన్నివేశాన్ని ఇవ్వలేదనే నెపంతో కూడా దౌర్జన్య చర్యలు జరుగుతున్నాయి.

ఈ వైపరీత్యాన్ని చూచినప్పుడు మన దేశం భవిష్యత్తు ఎలా ఉంటుందనే అనుమానం కలుగుతుంది. ఇలాటి చర్యలను ఎంత మాత్రం సహించటం జరగదని, తమ విధులేమిటో, సమాజం పట్ల తమ కర్తవ్యమేమిటో గ్రహించాలని విద్యార్థులకు ఖండితంగా చెప్పవలసిన సమయం ఆసన్నమైనది.

విద్యార్థులలో క్రమశిక్షణను నెలకొల్పటానికి యూనివర్శిటీ అధికారులు ధైర్యంగా చర్యలుతీసుకోవలసి ఉంటుంది. అయితే ఈ విషయంలో తల్లిదండ్రుల బాధ్యత తక్కువైనదేమీ కాదు. ఈ నాడు ఉపాధ్యాయులంటే విద్యార్థులకు పూర్వం ఉన్నంత గౌరవం లేదు. ఏ కారణం చేతనో కాని తల్లిదండ్రులంటే ఇంకా భక్తి, భయం ఉన్నాయి. అందుకోసం యూనివర్శిటీ అధికారులతోపాటు విద్యార్థులలో క్రమశిక్షణను నెలకొల్పటానికి తల్లిదండ్రులు; పోషకులు కూడా కృషి చేయటం అవసరం.

మైసూర్‌లో కాలేజీల మూసివేత

మైసూర్, డిసెంబర్ 10

మైసూర్ యూనివర్శిటీ రిజిస్ట్రార్ సలహాపై నగరంలోని కళాశాలలన్నిటినీ నేటి నుంచి డిసెంబర్ 20 వతేది వరకు మూసి వేశారు.

అంతర్విశ్వవిద్యాలయ యువజనోత్సవాల సందర్భంలో అల్లర్లు చెలరేగటమే ఈ చర్యకు కారణం.

విద్యార్థుల సమ్మె ఫలితంగా లక్నో యూనివర్శిటీ మూత

లక్నో, డిసెంబర్ 10

లక్నో యూనివర్శిటీ విద్యార్థులు తమ సమ్మెసంకల్పాన్ని విరమించుకోనందున, యూనివర్శిటీ కాలేజీలన్నింటినీ అనిర్దిష్టంగా మూసివేయడానికి యూనివర్శిటీ అధికారులు నిర్ణయించారని తెలుస్తోంది.

ఈ యూనివర్శిటీలోని కొందరు టీచర్ల నైతిక ప్రవర్తన లోపభూయిష్టంగా వున్నదనీ, లంచగొండితనం ప్రబలిందనీ, కాబట్టి అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలనీ 6500 మంది సభ్యులకు ప్రాతినిధ్యం వహించే, యూనివర్శిటీ విద్యార్థుల సంఘం సర్వసభ్య సమావేశం తీర్మానించింది. యూనివర్శిటీ ఉపాధ్యాయ సంఘం మొన్నటి రోజున సమావేశమై ఉపాధ్యాయులపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఖండించారు.

ఇటలీలో పత్రికల కొరత

రోమ్, డిసెంబర్ 10

ఇటలీ దేశం యీవేళ పత్రికలకు నోచుకోలేదు. ప్రింటింగ్ ప్రెస్సులకు సంబంధించిన పనివారంతా, ఎక్కువ జీతాలు కావాలనీ, ఉద్యోగ పరిస్థితులలో అనుకూలమైన మార్పులు రావాలనీ సూచిస్తూ, ఒక్కరోజు దేశవ్యాప్తంగా నిరసన సమ్మె చేశారు. దీని ఫలితంగా ఈ రోజు ఇటలీలో దినపత్రిక కంటికి కనబడలేదు!

ఇదిట్లా వుంటే, రొట్టెల కార్ఖానా వాళ్లు రెండు రోజులు సమ్మె చేస్తున్నారు. దానితో ఇటు చదువుకోడానికి పత్రిక, అటు తినడానికి రొట్టె కూడా లేకుండా పోయింది ఇటలీ ప్రజలకు.

నాసర్‌తో జయప్రకాశ్ చర్చలు

కైరో, డిసెంబర్ 10

రెండు రోజుల పర్యటనపై కైరో వచ్చిన భారత సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేడు అధ్యక్షుడు కర్నల్ నాసర్‌ను కలుసుకొని గంట కంటె ఎక్కువసేపు సంభాషణలు జరిపారు.

శ్రీ జయప్రకాశ్‌గారి పార్టీ రహిత ప్రజాస్వామ్య సిద్ధాంతం గురించి వారు చర్చ జరిపినట్టు తెలుస్తున్నది. ఈ సిద్ధాంతానికి, కర్నల్ నాసర్ ఊహించే జాతీయ సంఘానికి చాలా పోలికలు ఉన్నాయి.

న్యూఢిల్లీ, డిసెంబర్ 10

లోక్‌సభ ఈరోజున గనుల (సవరణ) బిల్లును స్వల్ప మార్పులతో ఆమోదించినది.

భారతగస్తీ పోలీసుల చిత్ర హింస

కరంసింగ్ వెల్లడించినట్టు వార్త

శ్రీనగర్, డిసెంబర్ 10

తనను అరెస్టు చేసిన మరునాడు చైనీస్ దళాల వారు తీవ్రంగా కొట్టి హింసించారనీ, మూడు రాత్రుల పాటు మంచులో పడుకోబెట్టి, మంచుపైన నడిపించారనీ లడక్‌లో చైనాచే ఖైదు చేయబడిన భారత గస్తీ పోలీసు దళ నాయకుడు కరంసింగ్ నేడు చెప్పాడు. పడుకోటానికి తనకు బట్టలు కూడా ఇవ్వలేదని, రెండు రోజులపాటు ఆహారం కూడా ఇవ్వలేదని ఆయన చెప్పాడు.

కరంసింగ్ ప్రస్తుతం జమ్ములోని సైనిక ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆయన వాంఙ్మూలాన్ని రికార్డ్ చేసి ఢిల్లీకి పంపించారు. (ఇందుకు సంబంధించిన తొలివార్తలను "ఆంధ్ర జనత" నిన్ననే ప్రచురించినది. వివరాలు ఇక్కడ ప్రచురిస్తున్నాం. -సం.)

హింది తెలిసిన చైనీస్ సైనికులు తనను, ఇతర భారతీయులను తెరపి లేకుండా ప్రశ్నలు అడుగుతూనే ఉన్నట్టు కరంసింగ్ చెప్పాడు. చైనీస్ స్థావరానికి సమీపంలోనే ఒక వైద్య దళం ఉన్నప్పటికీ వారికి వైద్య సహాయం అందజేయ లేదట. అయితే ప్రచారం కోసం ఖైదు చేయబడిన భారతీయులకు వైద్య సహాయం ఇస్తున్నట్టు చూపే ఒక ఫిలిమ్ మాత్రం తీశారని ఆయన అన్నాడు.

చైనావారు తమపై అకారణంగా కాల్పులు జరిపారని, వారు మరఫిరంగులు, చేతిబాంబులు ఉపయోగించారని కరంసింగ్ ధృవపరచారు. దీనిని చైనా వారు ఖండించిన విషయం పాఠకులకు విదితమే.

అక్టోబర్ 21 నాడు కోంగ్‌కాలోయ వద్ద జరిగిన ఈ సంఘటనలో భారత గస్తీ పోలీసులు రెండు గంటల సేపు చైనీస్ సైనికుల చాడిని ఎదిరించారని, తర్వాత తమవద్ద మందుగుండు సామగ్రి అయిపోయినందునే లొంగిపోయారని కరంసింగ్ చెప్పినట్టు తెలుస్తున్నది. భారత దళం సభ్యుల వద్ద తూటా స్టెన్‌గన్, 50 తూటాలు ఉన్నాయి. భారత గస్తీ దళం తమ స్థావరానికి తిరిగి వస్తుండగా చైనీస్ సైనికులు కాల్పులు జరిపారు. రెండు గంటలసేపు కాల్పులు జరిగాయి. గత్యంతరం లేక భారత దళం లొంగిపోయిందట. అరెస్టు చేసిన తర్వాత పోలీసులను చైనా స్థావరానికి తీసుకొని వెళ్లి, అక్కడ వారి కళ్లు కట్టి ఎక్కడికో అజ్ఞాత ప్రదేశానికి తీసుకొనివెళ్లారట. ఒకరితో ఒకరు మాట్లాడుకోవటానికి కూడా అనుమతి ఇవ్వలేదట. చనిపోయిన భారతీయుల శవాలను మర్నాడు గుర్రాలకు కట్టి తీసుకొనిపోయారట.

కరంసింగ్ అమృత్‌సర్ ప్రయాణం

జమ్ము సైనిక ఆస్పత్రిలో పదిరోజుల చికిత్స అనంతరం, ముందు చికిత్స నిమిత్తం కరంసింగ్‌ను ఈ రోజున విమానంలో అమృత్‌సర్ పంపించారు.

ధర్మబద్ధమైన ఇండియా వైదేశిక నీతి

ఉస్మానియా ప్రొఫెసర్ వివరణ

వాషింగ్టన్, డిసెంబర్ 7

ఇండియా విధానం ధర్మయుతమైన తటస్థ విధానమనీ, అది ఇండియా చరిత్రలో, ప్రజల మత జీవితంలో వేళ్లు పాతుకొన్నటువంటిదనీ ఉస్మానియా రాజకీయ శాస్త్రం ప్రొఫెసర్ పి. వి. రాజగోపాల్ ఇక్కడ జర్నలిస్టుల సభలో వివరించారు.

కాపిటల్ ప్రెస్‌క్లబ్ సమావేశంలో, ఉపన్యసిస్తూ, ప్రపంచ శాంతి సాధనే ఇండియా విదేశ విధానంలో ప్రధాన లక్ష్యమని శ్రీ రాజగోపాల్ అన్నారు.

ఇండియా మున్నగు పదకొండు దేశాలను ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ పర్యటించడం సంతోషకరమైన విషయమని, ఇందువల్ల ప్రపంచ శాంతి సాధనకు, రాజకీయ సుస్థిరతకు దోహదమవుతుందనీ శ్రీ రాజగోపాల్ అన్నారు.

రేడియో బ్రాడ్‌కాస్ట్‌లో "అమెరికన్స్ ఆల్" అనే శీర్షికను పదిసంవత్సరాలుగా నిర్వహించిన టాడ్ టాల్లిన్సన్ శ్రీ రాజగోపాల్‌ను సభానాదులకు పరిచయం చేశారు. అమెరికా సాంఘిక జీవితంలో అన్ని జాతుల వారు పాల్గొనడాన్ని చిత్రించే శీర్షికకు "అమెరికన్స్ ఆల్ (అందరూ అమెరికన్లే)" అనే పేరు పెట్టి టాడ్ దానిని నిర్వహించారు.

ఈ ఉపన్యాసం తరువాత శ్రీ రాజగోపాల్, జర్నలిస్టులు వేసిన ప్రశ్నలకు సమాధానాలిచ్చారు.

వినిమయ కార్యక్రమం క్రింద వీరు అమెరికాలో రాజకీయ శాస్త్రం బోధిస్తున్నారు.

సంపాదకలేఖలు

ఆర్యా, కల్వకుర్తి బస్‌స్టాండు వద్ద నాలుగు హోటళ్ళు గలవు. ప్రక్కనే ప్రయాణీకులకు వైయిటింగ్ రూం, ట్రావెలర్స్ బంగ్లా ఉన్నాయి. అక్కడ మురికి నీరు బస్ నిలబడే రోడ్డుపైనే పోస్తున్నారు. భరింపరాని దుర్వాసన. ప్రయాణీకులు రోగాలకు గురి అవుతున్నారు. గ్రామ ప్రజలు ఎన్నో సార్లు మున్సిపాలిటీ వారికి ఫిర్యాదు చేసి ఉన్నారు. లాభం లేకపోయింది. ప్రభుత్వం తగు చర్యలు గైకొంటారని ఆశిస్తున్నాను.

కల్వకుర్తి కుగంటి రామయ్య

మధ్యప్రదేశ్ ప్రభుత్వ సిబ్బంది సమ్మె

భోపాల్, డిసెంబర్ 11

మధ్యప్రదేశ్ రాష్ట్ర మంతటా, మూడవ తరగతి, నాల్గవ తరగతి ప్రభుత్వ సిబ్బంది సమ్మె ప్రారంభించిన సందర్భంలో మూడవ తరగతి సిబ్బంది సంఘం శాఖాలు ప్రముఖ నాయకులను పది మందిని నిన్న అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో దుర్గ్ జిల్లా ఉద్యోగులపై తీసుకున్న చర్య ఉపసంహరించాలని వారం రోజుల క్రితం నిరశన వ్రతం ప్రారంభించిన నలుగురు నాయకులు కూడా ఉన్నారు.

గత అక్టోబర్ 7వ తేదీన ఒక్కరోజు నిరశన సమ్మె జరపాలని మూడవ తరగతి సిబ్బంది సమ్మె పిలుపు యివ్వగా దుర్గ్ జిల్లాలోని వారు ఆ నాడు సమ్మె చేశారు ఆనాడు సమ్మె అధికారికంగా విరమించబడినా, ఆ వర్తమానం అందక దుర్గ్‌లో సిబ్బంది సమ్మె జేశారు దానిపై జారీమీద ప్రభుత్వం క్రమశిక్షణ చర్య తీసుకున్నది.

వారిపై తీసుకొన్న క్రమశిక్షణ చర్యలు రద్దుచేయాలని ఎంత వేడినా ప్రయోజనం లేకపోయినందున, నిన్నటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె ప్రారంభించారు. మొత్తం 48 జిల్లాలకు 18 జిల్లాలనుండి సిబ్బంది సంఘ కార్యాలయానికి వచ్చిన వర్తమానం ప్రకారం ఆయా జిల్లాలలో నూటికి 80,90 మంది పనులలోకి వెళ్ళనట్లు తెలిసింది.

భోపాల్ సెక్రటేరియట్ పల్చబడ్డది. 52 శాతం ఉద్యోగులు, సిబ్బంది పనులు మానివేశారనీ, సిటీలోని ఇతర ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేస్తున్న 887 మందికిగాను 622 మంది పనిలోకి వచ్చినట్లు ప్రభుత్వ ప్రతినిధి తెలిపాడు

సరియైన సమ్మె నోటీసు యివ్వలేదనీ, సమ్మె ప్రారంభించడానికి త్రీరోజు సిబ్బంది సంఘం ప్రతినిధులు సమ్మె జరుప సంకల్పించినట్లు తెలిపారనీ, అందువల్ల ఈ సమ్మె అక్రమమనీ, అశాస్త్రీయమనీ ప్రభుత్వ ప్రతినిధి అన్నాడు. దుర్గ్ ఉద్యోగులపై తీసుకోబడిన చర్య విషయంలో ప్రభుత్వం అభిప్రాయాన్ని మార్చుకోజాలదని ఆ ప్రతినిధి స్పష్టంగా తెలిపాడు.

ఇండోర్, గ్వాలియర్, చట్టిస్‌ఘర్ ప్రాంతాలలో ప్రార్థన సమావేశాలు, ఉత్సవాలు జరపడంతో సమ్మె కార్యక్రమం ప్రారంభమైనది.

రాయపూర్‌లో ఖజానా శాఖ చెవులువప్పగించనివారిని అక్కడికక్కడే విచారించేందుకు సమ్మరీ కోర్టులు నెలకొల్పవలసిందిగా రాయపూర్ అధికారులకు ప్రభుత్వం ఆదేశం యిచ్చింది.

అరెస్టు చేసిన ఉద్యోగుల నందరినీ ప్రభుత్వం విడుదల చేయాలనీ, ఇలాంటి అరెస్టుల ద్వారా సిబ్బందిలో భయభీతులు పెంచినంత మాత్రాన అవలు సమస్య పరిష్కారం కాదనీ మధ్యప్రదేశ్ ప్రజా సోషలిస్టు పార్టీ కార్యదర్శి పండిట్ యస్. ఎన్. కాశ్మీరీ నేడు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశాడు.

దేశాన్ని ఎదుర్కొన్న ప్రస్తుత క్లిష్ట పరిస్థితులలో, ముఖ్యమంత్రి విజ్ఞతతో, దూరదృష్టితో వ్యవహరించి, సమ్మె జరగటానికి అవకాశమే లేకుండా సిబ్బంది కోర్కెలు ఆమోదించివుండవలసిందనీ, ఇప్పుడైనా వారు వెంటనే ఆ పని చేయాలనీ శ్రీ కాశ్మీరీ విజ్ఞప్తి చేశారు.

మధ్యప్రదేశ్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సమ్మెను వెంటనే విరమించవలసిందిగా ప్రభుత్వ ఉద్యోగులందరికీ విజ్ఞప్తి చేశారు. ఇబ్బందులు, కష్టాలు తొలగించుకోడానికి చట్టబద్ధమైనచర్య సబబుగా వుంటుందంటూ, ప్రజాస్వామిక వ్యవస్థలో నిరశన వ్రతాలకు, సమ్మె లాంటి ప్రత్యక్ష చర్యలకు తావు లేదనీ వారన్నారు.

ప్రపంచ శాంతికి నిరశనదీక్ష

రాజమండ్రి, డిసెంబర్ 11

భారత దేశంపై జరిగిన చైనా దురాక్రమణ ప్రపంచశాంతి భద్రతలకు భంగం కలుగకుండుటకై ప్రముఖ ఆంధ్రసేవా కార్యకర్త శ్రీ పి. సూర్యప్రకాశరావుగారు 14 రోజుల నిరశన దీక్షను నిన్న ప్రారంభించారు.

పిఠాపురం దేవత 'జగజ్జనని' తన యీ అభీష్టాన్ని యీడేర్చగలందులకై యీ దీక్షను శ్రీ ప్రకాశరావుగారు ప్రారంభించారు.

ప్రభుత్వ వైఖరిలో మార్పు లేదు

నూనె అన్వేషణకు విదేశ సహాయం కోరటంపై మంత్రి వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 10

దేశంలో నూనె అన్వేషణకు విదేశ సహాయం స్వీకరించాలని ప్రభుత్వం ఇటీవల గైకొన్న నిర్ణయం వల్ల ప్రభుత్వవిధానం మారలేదని లోక్‌సభలో గనులు, నూనె మంత్రి శ్రీ కె. డి. మాలవీయ నేడు స్పష్టీకరించారు ప్రభుత్వ పారిశ్రామిక విధానానికి ఈ నిర్ణయం అనుగుణంగానే ఉన్నదని ఆయన అన్నారు.

అనుబంధ పద్దులకు లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబర్ 11

వర్తమాన ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన అనుబంధ పద్దులను లోక్‌సభ నేడు ఆమోదించినది.

అనుబంధ పద్దుల మొత్తం 14 65,16,000 రూపాయలు.

సమాజాభివృద్ధి శాఖ ఉపమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి తన మంత్రిత్వశాఖపై విమర్శలకు సమాధానమిస్తూ, సహకార విధానాన్ని అమలు జరపటానికి ప్రభుత్వం గైకొన్న చర్యలను వివరించారు. కొత్త సహకార సంఘాల స్థాపన విషయంలో రాష్ట్రప్రభుత్వాలు ఆగస్టులో పంపిన పథకాలను కేంద్రం సెప్టెంబర్‌లో ఆమోదించినదని ఆయన తెలియజేసారు. సహకార సేద్యానికి సంబంధించి ఒక సంఘం, ఉత్పత్తి శాఖల క్రమాల కోసం రుణం సేకరించే మార్గాల అన్వేషణకు మరో సంఘం నియమించ బడినట్టు ఆయన ఈ సంద ర్భంలో వెల్లడించారు. అకు ఎరువు ఉత్పత్తులను పెంచించాలని కూడా ప్రభుత్వం నిశ్చయించినట్టు ఆయన తెలియజేసారు.

ఐసెన్‌హోవర్ ఆగమన దృశ్యాలు

కొత్త వార్తా చిత్రం విడుదల

న్యూఢిల్లీ, డిసెంబర్ 11

పాలం విమానాశ్రయానికి అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ రాక, రాష్ట్రపతి భవనానికి ఊరేగింపుతో వెళ్ళటం మొదలగు దృశ్యాలు ఫిలిమ్స్ డివిజన్ వారు నేడు విడుదల చేస్తున్న వార్తా చిత్రంలో చేర్చబడినాయి.

"ఊహించనంతటి ఘనస్వాగతం"

న్యూయార్క్, డిసెంబర్ 10

అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్‌కు న్యూఢిల్లీలో ఇంతటి అపూర్వ స్వాగతం లభిస్తుందని అమెరికా ప్రజలు ఊహించనైనా లేదు.

ఐసెన్‌హోవర్ పర్యటనను రిపోర్ట్ చేయటానికి వెళ్ళిన విలేఖరులుతమ పత్రికలకు పంపిన వార్తలలో అమెరికా అధ్యక్షునికి లభించిన స్వాగతం 1955లో కృశ్చేవ్ న్యూఢిల్లీకి వచ్చినప్పుడు ఆయనకు లభించిన స్వాగతం కన్న ఎన్నో రెట్లు ఘనంగా ఉన్నదని వ్రాశారు.

ఐసెన్‌హోవర్ భారత పర్యటన పరిణామాలలో ఒక కేమిటంటే ఇండియాకు సంబంధించిన సమస్యలకు, భారత దేశం సాధించిన అభివృద్ధికి అక్కడి పత్రికలు ఇప్పుడు అధిక స్థానాన్ని కేటాయిస్తున్నాయి. ఇండియాలో జెట్ విమానాలు తయారవుతున్నాయన్నది అమెరికా ప్రజలకు చెప్పుకోదగ్గ వార్త. అలాగే ఇండియాలో రైలు ఇంజన్లు, రైలు పెట్టెలు టెలిఫోన్లు తయారవుతున్నాయనీ కూడా ఇంతవరకు ఇక్కడి ప్రజలకు తెలియదు.

జెనీవా, డిసెంబర్ 10

అంతర్జాతీయ బలికమ్యూనికేషన్ సంఘం సహాయ కార్యదర్శిగా భారతీయుడు డాక్టర్ మనోహర్ బాలా సారవతే [49] ఎన్నికైనారు.

రైల్వేలలో నేరాల సంఖ్య పెరుగుదల

లోక్‌సభలో సభ్యుల విమర్శ

న్యూఢిల్లీ, డిసెంబర్ 11

దేశంలోని కొన్ని ప్రాంతాలలో నడుస్తున్న రైళ్ళలో నేరాల సంఖ్య హెచ్చటం పట్ల నేడు లోక్‌సభలో పలువురు సభ్యులు ఆందోళన ప్రకటించారు.

కేంద్ర రైల్వేల ఉపమంత్రి శ్రీ షానవాజ్ ఖాన్ ఇచ్చిన సమాధానం పట్ల కూడా కొందరు సభ్యులు అసంతృప్తి ప్రకటించారు.

ఉపమంత్రి సమాధానాలు తనకు ఆశ్చర్యం కలిగించాయని స్పీకర్ కూడా అన్నారు.

ఉత్తర, ఈశాన్య రైల్వేలలో నేరాల సంఖ్య హెచ్చినట్టు ఉపమంత్రి అన్నారు. ఈ మధ్య ఆరు హత్యలు, ఏడు దోపిడీ సంఘటనలు, 85 దొంగతనాలు జరిగినట్టు ఆయన తెలియ జేసారు. పై నేరాల సందర్భంలో ప్రయాణీకులకు 7.86 లక్షల రూపాయల నష్టం సంభవించనదనీ, రైల్వే శాఖకు 160 రూపాయల నష్టం సంభవించిందనీ ఆయన అన్నారు.

నేరాలను అరికట్టడానికి ప్రభుత్వం అనేక చర్యలను గైకొన్నట్టు ఉపమంత్రి వెల్లడించారు. రైల్వేలలో తిరుగాడే అనుమానాస్పదులను మరింత జాగ్రత్తగా కనిపెట్టి చూస్తుండాలని రాష్ట్ర ప్రభుత్వాలకు ఉత్తర్వులు జారీ చేసినట్టు ఆయన తెలియజేసారు. రైల్వే పోలీసులకు ట్రెయిన్ మధ్య పెట్టెలో వసతి కల్పించారు. ముఖ్యంగా స్త్రీల పెట్టెకు పక్కనే పోలీసులు ఉంటారు. ఒంటరిగా ప్రమాణాలు చేస్తున్న ఆడవాళ్ళ విషయంలో జాగ్రత్త వహించాలని టికెట్ కలెక్టర్లను, కండక్టర్లను ఆదేశించారు.

రైళ్ళవెంట రక్షణ దళాలు ఉన్నప్పటికీ నేరాల సంఖ్య ఎందుకు పెరిగినదని ఒక సభ్యుడు ప్రశ్నించాడు.

"దేశంలో సాధారణ పరిస్థితికి అనుగుణంగా ఉండేటట్టు" అని ఉపమంత్రి సమాధాన మిచ్చారు.

శ్రీ ఖాన్ పై విధంగా అన్నందుకు అనేక మంది సభ్యులు ఆక్షేపణ తెలియజేశారు.

స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ జోక్యం చేసుకొని, ఉపమంత్రి అలా అనటం తనకు ఆశ్చర్యం కలిగించినదనీ, నేరాల సంఖ్య ఎందువల్ల పెరుగుతున్నదో తెలుసుకోవాలని సభ్యులు కోరుతున్నారనీ, రైల్వేలన్నీ ప్రభుత్వ యాజమాన్యంలో ఉన్నప్పుడుప్రభుత్వం ఇలాంటి సమాధానం ఇవ్వరాదనీ అన్నారు.

రైల్వేలలో నేరాల సంఖ్య పెరిగినదనటం సరి కాదనీ, కొన్ని భాగాలలో మాత్రమే నేరాలు హెచ్చాయనీ ఉపమంత్రి అన్నారు.

ప్రయాణీకులకు రక్షణ పొందే హక్కు ఉన్నదని స్పీకర్ అన్నారు. ప్రయాణీకుల రక్షణకు ప్రభుత్వం గైకొన్న చర్యలను గూర్చి సభలో వివరించాలని స్పీకర్ ఉపమంత్రిని కోరారు.

శాంతి, భద్రతలు రాష్ట్రాల బాధ్యతకనుక, ఈ విషయంలో చర్యలు గైకొన వలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను కోరామని శ్రీ ఖాన్ అన్నారు.

రైల్వేల రక్షణ దళం రైల్వే ఆస్తిపాస్తులను రక్షించటానికి మట్టుకేనని ఆయన వివరించారు. రైల్వే పోలీసులు రాష్ట్ర ప్రభుత్వాల ఆజమాయిషీలో ఉంటారని, ప్రయాణీకుల రక్షణ బాధ్యత వారిదేనని, రైల్వే రక్షణ దళానికి బాధ్యత లేదని ఆయన అన్నారు.

ఇంకా పెక్కు మంది సభ్యులు అనుబంధ ప్రశ్నలు వేయడానికిగాను నిలవగా స్పీకర్ జోక్యం చేసుకొని, సభ్యులను కలుసుకో గలనని ఇదివరలో రైల్వే మంత్రి చెప్పారనీ, సభ్యులు ఆయనను కలుసుకొని ఈ విషయం చర్చించ వచ్చునని అన్నారు.

పాలస్తీనా శరణార్థుల సహాయానికి ఇండియా విరాళం

ఐక్యరాజ్యసమితి, డిసెంబర్ 10

పాలస్తీనా శరణార్థులకు సహాయం అందజేయటానికి ఏర్పడిన ఐక్యరాజ్య సమితి సహాయక సంస్థకు ఇండియా లక్ష రూపాయలు విరాళం ఇస్తున్నట్టు సమితిలో భారత ప్రతినిధి శ్రీ రాజేశ్వర్ దయాళ్ నేడు ప్రకటించారు.

సిలోన్‌లో తమిళ పార్టీ

కొలంబో, డిసెంబర్ 10

సిలోన్‌లో ప్రత్యేక తమిళ రాష్ట్రం ఒకటి ఏర్పాటు చేయాలని కోరుతూ వచ్చే ఎన్నికలలో పోటీ చేయటానికి ఉత్తర సిలోన్‌లోని తమిళ భాషా ప్రాంతంలో ఒక కొత్త పార్టీ స్థాపించబడింది. మాజీమంత్రి శ్రీ సుందరరామలింగం దీనికి స్థాపకులు.

పురావస్తు సంరక్షణ

సమగ్రశాసనం రూపొందించే సంకల్పం

హైదరాబాద్, డిసెంబర్ 11

జాతీయ ప్రాధాన్యం గల ప్రాచీన కళా ఖండాలను, పురావస్తువులను, చారిత్రిక ప్రాధాన్యం గల భవనాలను భద్రపరచే సమగ్ర శాసనం భారత పార్లమెంట్ ఆమోదించినది.

ఆ చట్టంక్రింద రక్షణకు రాని పురావస్తు కళా ఖండాలను రాష్ట్ర స్థాయిలో భద్రపరిచే తలంపుతో, ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో అమలులో వున్న శాసనాలు సమన్వయపరుస్తూ, ఆంధ్రప్రదేశ్ అంతటికీ ఒకే ఒక శాసనాన్ని ప్రభుత్వం సిద్ధపరిచింది.

తెలంగాణాలో జాతీయ ప్రాధాన్యంలేని శిలాశాసనాలు 200 పైగా ఉన్నాయి. ఆంధ్ర జిల్లాలలో జాతీయ ప్రాధాన్యం గలవిగా ప్రకటించబడిన 129 పురాచిహ్నాలలో ముప్పయింటిని రాష్ట్ర ప్రభుత్వం పరంచేయ వచ్చును ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేకంగా పురావస్తుశాఖ లేనందున, హైదరాబాద్‌లోని పురావస్తు శాఖ డైరెక్టర్ ఆంధ్ర జిల్లాలపై ఆధిపత్యం విస్తరింప జేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినది.

సాంచీలో దలైలామా ప్రార్థనలు

సాంచీ, డిసెంబర్ 10

సాంచీ పర్వత శిఖరంపై "నవ విహార్" ఆలయంలో దలైలామా నేడు ప్రార్థనలు జరిపారు.

ఆలయంలో ప్రార్థనల సందర్భంగా వెయ్యి దీపాలు వెలిగించారు.

మానవుని అజ్ఞానం తొలగిపోవాలని దలైలామా "మహాయాన" ప్రార్థనలు జరిపారు.

భారతదేశంలోని బౌద్ధక్షేత్రాల సందర్శనార్థం దలైలామా రెండు నెలల పాటు యాత్రలు చేస్తూ నిన్న ఇక్కడికి వచ్చారు.

సంస్కృత పత్రికలకు ప్రభుత్వ గ్రాంటు

న్యూఢిల్లీ, డిసెంబర్ 10

దేశంలోని సంస్కృత భాషా పత్రికలకు ఆర్థికంగా ప్రభుత్వం సహాయ పడాలని కేంద్ర సంస్కృత బోర్డువారు చేసిన సిఫారసును ప్రభుత్వం ఆమోదించింది.

ఈ స్కీముక్రింద ప్రభుత్వ సహాయం కోరే సంస్కృత పత్రికల వారు డిసెంబర్ 31 వ తేదీలోగా కేంద్ర విద్యా మంత్రిత్వశాఖలోని సంస్కృత విభాగం వారికి దరఖాస్తులు పంపుకోవాలని విద్యా మంత్రిత్వశాఖ వారొక ప్రకటన చేశారు.

తెలుగు అకాడమీ పేరు మార్పు

హైదరాబాద్, డిసెంబర్ 10

తెలుగు అకాడమీ ఆఫ్ సైన్సు గవర్నింగ్ బాడీ గత ఆదివారం స్పీకర్ కాళేశ్వరరావుగారి అధ్యక్షతన సమావేశమై, అకాడమీ పేరును "తెలుగు అండ్ ఉర్దూ అకాడమీ ఆఫ్ సైన్సు అండ్ హిస్టరీ" అని మార్చడానికి తీర్మానించారు. జనరల్ బాడీ సమావేశం డిసెంబర్ 2వ తేదీన జరిగినపుడు, దీనికి సంబంధించిన నిబంధనల సవరణ ప్రవేశ పెడతారట. శాస్త్రము, చరిత్రలకు రెండు భాషలలోను వేర్వేరుగా సంపాదకవర్గాలను నియమించి, నిధులు విడివిడిగా మంజూరు చేస్తారట.

గుంపుపై కరణం కాల్పులు

హైదరాబాద్, డిసెంబర్ 11

చిమ్మలదిన్న గ్రామ కరణం వెంకటరావు ఇంట్లో దొరబడి, ఆయన్ను హత్య చేయాలనే ఉద్దేశ్యంతో 5రి మంది గుంపు పైకి రాగా వెంకటరావు గత 5వ తేదీన తుపాకి కాల్చాడనీ, ఆ కాల్పులలో ఒకరు గాయపడ్డారని తెలిసింది. పోలీసుల దర్యాప్తు ప్రారంభమైనది.

హైదరాబ

గ్రామీణ మహిళా కార్యకర్తలకు శిక్షణ

విజయవాడ, డిసెంబర్ 10

ప్రణాళికల విజయానికి ప్రజాసహకారం సాధించేందుకుగాను గ్రామీణ మహిళా సేవకురాండ్రకు అవసరమైన శిక్షణ ఇచ్చే పథకాన్ని కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ప్రయోగాత్మకంగా ముందు ఈ శిక్షణ స్కీమును మూడు రాష్ట్రాలలో ప్రారంభిస్తారట. అందులో ఒకటి ఆంధ్ర ప్రదేశ్.

విజయవాడలో డిసెంబర్ 20వ తేదీ నుండి యీ శిక్షణ తరగతులు మూడు నెలలు నిర్వహింపబడతాయట. భారత గ్రామీణ మహిళా సంఘం శాఖా ప్రతినిధులు 40 మందికి, యీ శిక్షణ తరగతులలో ప్రవేశ ముంటుందని, భారత గ్రామీణ మహిళా సంఘం కార్యదర్శిని శ్రీమతి అచ్చమాంబగారు తెల్పుతున్నారు.

అన్ని భాషలలో రబ్బరు ముద్రలకై

సుందర అండ్ కో.

సుల్తాన్ బజార్, హై. ఫోన్: 816

జిల్లాల ఆర్డర్లు వి. పి. పి. ద్వారా.

వైద్యం నేర్చుకోండి!

ఇంటివద్ద నున్నప్పుడు పోస్టల్ ట్యూషన్ ద్వారా ప్రభుత్వ రిజిస్టర్డు కాలేజి నుండి డిప్లొమా పొందగలరు. ఉచిత ప్రాస్పెక్టస్ నకు వ్రాయండి.

INDIAN HOMEOPATHIC COLLEGE,
(AJH) JULLUNDUR CITY.

భవన నిర్మాణానికి

అనుగుణ్యమైన ప్లాట్లను అమ్మదలచిన గాని, కొనదలచిన గాని మాతో సంప్రదించండి:

మోడరన్

గవర్నమెంట్ అండ్ పబ్లిక్ అక్షనర్స్
మాలకుంట రోడ్, హైద్రాబాద్.
ఫోన్ నెం: 5837

రు. 6/ కు వాచి



15 జ్యూయల్స్ రిస్టువాచీ 5 వండ్ల గ్యారంటీతో రు. 6-కు మా చెయిన్ సిస్టమ్ స్కీంక్రిందదొరుకును. పోస్టేజి అదనం. మా కామిషీ సెంటును ప్రచారం చేయడానికి ఈ స్కీము ప్రవేశ పెట్టబడినది. పూర్తి సంతృప్తి కలుగును. లేనిచో సొమ్ము వాపసు. వేడే వ్రాయండి:

London Commercial Co.
P. B. 2 (W-55) Amritsar.

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు:

రాష్ట్రంలో వ్యవసాయ పాఠశాలలు

భారత ప్రభుత్వం సూచనలకై నిరీక్షిస్తున్నట్లు విద్యా మంత్రి వెల్లడి

హైద్రాబాద్, డిసెంబర్ 11

వ్యవసాయదారుల పిల్లలకు, నూతన వ్యవసాయ విధానాలలో ప్రత్యేకంగా శిక్షణ యిచ్చేందుకు గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ పాఠశాలలు నెలకొల్పే పథకం విషయమై కేంద్ర ప్రభుత్వం సూచనల కొరకు రాష్ట్ర ప్రభుత్వం నిరీక్షిస్తున్నదని, వారి సలహాలు, సూచనలు అందిన తర్వాత, యీ సంబంధమైన ప్రతిపాదనలను ప్రభుత్వం పరిశీలిస్తుందని అసెంబ్లీలో విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావుగారన్నారు.

వ్యవసాయ మంత్రికి బదులు అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో జవాబులు చెబుతూ ఇంకా వారిలా తెలిపారు:

"మంజూరీలో నిర్వహించబడుతున్న వ్యవసాయ పాఠశాలలు లాంటివి దేశంలో ఎలా పని చేస్తున్నదీ పరిశీలించి నివేదిక సమర్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక సంఘాన్ని నియమించినది. వీటితోపాటు బేసిక్ వ్యవసాయ పాఠశాలలు, గ్రామీణ వ్యవసాయ పాఠశాలలు పనిచేస్తున్న తీరును కూడా ఆ కమిటీవారు పరిశీలించి, ఇటీవలనే భారత ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు"

ఆ కమిటీ నివేదికను పరిశీలించిన మీదట, వ్యవసాయ విద్యా విధానము, పద్ధతుల విషయమై కేంద్ర ప్రభుత్వం సూచనలు చేస్తుందనీ, వారి సూచనలు అందిన తర్వాత యీ విషయమైన ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించ గలదనీ విద్యామంత్రి తెలిపారు.

తెలంగాణా ఉద్యోగుల కష్టాలు

విచారించే కమిటీకి రెండే రెండు ఫిర్యాదులు వచ్చాయనీ, ఆ రెండు సందర్భాలలోను సీనియర్ టైపోగ్రాఫర్లయిన వారిని సూపరింటెండెంట్లుగా తీసుకోవడగుననే సర్వసాధారణ విధానం ప్రకారమే పరిష్కృతం కాగలవనీ శ్రీ రాజలింగం ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి జవాబు చెప్పారు.

శిస్తు రిమిషన్‌లు

1368 ఫసలీలో 520 గ్రామాలలో భూమి శిస్తు రిమిషన్ యివ్వబడిందనీ, ఇదే విధంగా 1367 లో 886 గ్రామాలలో భూమి శిస్తు రిమిషన్ యిచ్చినట్లు అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో రెవెన్యూ మంత్రి రంగారెడ్డి గారు తెల్పారు. 1367 ఫసలీలో రిమిషన్ యిచ్చిన మొత్తం రూ. 4,577,18 = 45లు అని గూడా మంత్రిగారు తెల్పారు.

దేవనూర్ ప్రాజెక్టు

దేవనూర్ ప్రాజెక్టు నిర్మాణం ఆర్థికంగా నష్టదాయకమని తేలినందున ఆ ప్రాజెక్టు నిర్మాణం తలంపును ప్రభుత్వం వదులు కున్నట్లు మంత్రి జె. వి. నరసింగరావు గారు తెలిపారు.

నిన్నటి ప్రశ్నోత్తరాలు

ఆంధ్రప్రదేశ్‌లోని చిన్న పరిశ్రమల వినియోగానికై 58-59లో 45 టన్నులు, 59-60లో 125 టన్నులు మంజూరు చేసిందని ముఖ్యమంత్రి నిన్నటి ప్రశ్నోత్తరాల సమయంలో తెలిపారు.

సింగరేణి కాలరీస్‌లో 1961-62 నాటికి సాలీనా బొగ్గు ఉత్పత్తి 30 లక్షల టన్నులకు పెంచడానికి అనుగుణ్యంగా ఆధునాతన యంత్రాలు సేకరించ బడుతున్నాయి. 1956లో 16,81,577 టన్నులు, 1957లో 19, 9,496 టన్నులు, 1958లో 21,16,566 టన్నుల బొగ్గు సింగరేణి కాలరీస్‌లో ఉత్పత్తి అయినట్లు ముఖ్యమంత్రి విశ్వేశ్వరరావు గారి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

రామగుండం థర్మల్ స్టేషన్‌లో 12,600 కిలో వాట్లుల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతున్నది. దీనికి ఉద్యోగులు, సిబ్బంది జీత భత్యాలు అంతా కలుపుకొంటే రోజుకు రూ. 8,419-41 ఖర్చవుతుందనీ, ఆదాయం రోజుకు రూ. 18,200 ఉంటుందనీ అంచనా వేయబడినట్లు శ్రీ చొక్కారావు ప్రశ్నకు సమాధానంగా మంత్రి జె. వి. నరసింగరావుగారు నిన్న అసెంబ్లీలో తెలిపారు. రామగుండం థర్మల్ స్టేషన్‌కు అనుబంధంగా, శాశ్వతంగా ఒక సబ్ స్టేషన్ నిర్మాణం జరుగుతున్నది. దీనికి రూ. 18,30,000 ఖర్చవుతుంది.

హైద్రాబాద్ నగరాభివృద్ధికి పదకొండుకోట్ల రూపాయల పథకం ఒకటి తయారైంది. ఈ పథకం ప్రభుత్వానికి అందిందనీ, తృతీయ ప్రణాళికలో, బస్తీల అభివృద్ధి కార్యక్రమాలతోపాటు దీని పరిశీలన జరుగుతుందనీ స్థానిక మంత్రికి బదులు ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డిగారు అసెంబ్లీలో తెలిపారు.

అసెంబ్లీ సభ్యులకు మంత్రులు సభలో యిచ్చే వాగ్దానాలు, చేసే ప్రకటనలు ఎంతవరకు అమలు జరుగుతున్నది పరిశీలించడానికి 'వాగ్దానాల కమిటీ' నిన్న శ్రీ పి. వి. నరసింహారావును తెయిర్మన్‌గా ఎన్నుకున్నట్లు స్పీకర్ కాళేశ్వరరావు గారు నేడు అసెంబ్లీలో ప్రకటించారు. శ్రీ విజయభాస్కర్ రెడ్డి ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారు.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వానికి 11వ పద్ధతిగా ట్రాక్టర్లు, బుల్ డోజర్లు ఉన్నాయనీ, వీటిలో 51 మాత్రం పనిచేస్తున్నట్లు వ్యవసాయ మంత్రి బదులు శ్రీ పట్టాభిరామారావుగారు నేడు అసెంబ్లీలో తెలిపారు ఆంధ్రప్రదేశ్‌లో 38 చక్రాలుగల ట్రాక్టర్‌లు, 51 చక్రాలు బులేని క్రాలర్ ట్రాక్టర్లు, 98 బుల్ డోజర్ యూనిట్లు, 2338 ఆయిల్ ఇంజన్లు ఉన్నాయనీ, వీటిలో యితర జిల్లాలకు జిల్లాలోనంచెను హైద్రాబాద్ జిల్లాలో హెచ్చుగా వున్నాయనీ మంత్రిగారు తెలిపారు. హైద్రాబాద్ జిల్లాలో 11 చక్రాల ట్రాక్టర్‌లు 38 క్రాలర్ ట్రాక్టర్లు, 10 బుల్ డోజర్ యూనిట్లు ఉన్నాయి.

కరీంనగర్ జిల్లా జడ్జివారి కోర్టులో

దావా నెం. (21/5) ఆఫ్ 1958

దూలం పీరమల్లు ఇతరులు } { బూసాసర్వయ్య ఇతరులు

బూసా రాజమల్లుకు, తండ్రి నర్సయ్య, కులం గొల్లలు, వయస్సు 25, వృత్తి వ్యవసాయం, కాపురం పేద్ర గ్రామం, కరీంనగర్ తాలూకా

ప్రతివాది బూసా నర్సయ్య చనిపోయాడనీ, అతని లీగల్ ప్రతినిధినిగా నిన్ను చేయాలనీ కోరుతూ ఒక దరఖాస్తును వాదులు దాఖలు చేశారు ఇందు మూలముగా నిన్ను అదేశించడ మేమనగా, ఈ కోర్టులో 15-12-1959 వ తేదీన ఉదయం 11 గంటలకు హాజరయి చనిపోయినవని లీగల్ ప్రతినిధిగా నిన్ను ఎందుకు చేయకూడదో సంజాయిషీ ఇవ్వవలెను. అలా చేయని పక్షంలో నీ పరోక్షంలో కేసు విచారించబడి తీర్పు చెప్పబడును. ఎక్స్ పార్టీ ప్రొసీడింగ్సు నీపై తీసుకోబడును.

కోర్టువారి ఆదేశానుసారం
(సం) సి ఆనందరావు,
వాదులకు అడ్వొకేటు.

7వ దిగ్విజయ సంయుక్త వారం!

సారథీ వారి

భాగ్యదేవత

సావిత్రి, రాజసులోచన, సూర్యకాంతం, జగ్గయ్య,

ప్యారడైజ్ సికిందరాబాద్ — శ్రీనివాస పిక్చర్ ప్యాలెస్ వరంగల్

ఆటల సమయాలు: 2-30, 6-00, 9-30.

[Trupix] — నవయుగ రిలీజ్ —

నేడే చూడండి! నేడే చూడండి!!

బసంత్ పిక్చర్స్ వారి

హనుమాన్ పాతాళ విజయం

(కొన్ని దృశ్యాలు కలర్‌లో)

నటీనటులు: [illegible]
దర్శకుడు బాబూభాయ్ మిస్త్రీ — సంగీతం కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ, విజయభాస్కర్
మాటలు, పాటలు: శ్రీ శ్రీ

ప్రభాత్ హైదరాబాద్ — అలంకార్ సికిందరాబాద్ — లక్ష్మీ వరంగల్

- ప్రీ పాసులు చెల్లనేరవు -

[Nima] — చిత్ర రిలీజ్ —

ఆంధ్రప్రదేశ్‌లో 363 లక్షల భూమిశిస్తు బకాయిలు

జిల్లాలవారీ వివరాలు

హైద్రాబాద్, డిసెంబర్ 10

ఆంధ్రప్రదేశ్ శాసన సభలో, నేడు శ్రీ స్వర్ణ వేమయ్య గారి ప్రశ్నకు సమాధానంగా వివిధ జిల్లాలలోను 1366 ఫసలీ వరకు 3,62,89,347 రూపాయలు భూమిశిస్తు బకాయి ఉన్నట్లు రెవెన్యూ మంత్రి తెలియపరిచారు జిల్లాలవారీగా బకాయిల వివరాలు:-

శ్రీకాకుళం రు 18,34,'20, విశాఖపట్నం రు. 17,50,906, తూర్పుగోదావరి రు. 33 (2,341, పశ్చిమ గోదావరి రు. 18,30,917, కృష్ణా రు. 18,06,808, గుంటూరు రు 21,65,716, నెల్లూరు రు. 49,51,581, కడప రు. 5,46,347, అనంతపురం రు. 2,43,018, కర్నూలు రు. 6,16,268, చిత్తూరు రు. 22,27,699, హైద్రాబాద్ రు. 53,22,201, మహబూబ్‌నగర్ రు 27 45 459, ఆదిలాబాద్ రు. 3,70,248, నిజామాబాద్ రు. 16,83,009, మెదక్ రు. 34,88,061 కరీంనగర్ రు. 2,06,501, వరంగల్ రు.5,80,966,నల్లగొండ రు.10,31,434, ఖమ్మం రు. 8,57,562.

చురుకుగా వసూలుచేయాలని ఉద్బోధ

మహబూబ్‌నగర్, డిసెంబర్ 10

మహబూబ్‌నగర్ జిల్లాలో రెవెన్యూ బకాయిలు చురుకుగా వసూలు చేయించే సందర్భంగా జిల్లాలోని ఆర్. డి. ఓ. లు, తహసీల్దార్ సమావేశం జరిగింది. రెవెన్యూ బోర్డు ఐదవ సభ్యులు శ్రీ ఎం. టి. రాజుగారు ఈ సమావేశానికి హాజరై, వారం వారం కనీసం 25 వేల రూపాయల బకాయిలైనా వసూలు చేయాలనే పట్టుదలతో అధికారులు కృషి చేయాలని ఉద్బోధించారు. కొడంగల్, మఖ్తల్, వనపర్తి తాలూకాలలో రెవెన్యూ, తక్కావీ రుణాల వసూళ్ళ పని చురుకుగా జరుగుతున్నందుకు వారు సంతృప్తిని వెలిబుచ్చారు. తర్వాత జిల్లా కలెక్టర్ ఆఫీస్ తనిఖీ చేసి, శ్రీ రాజుగారు తిరిగి వెళ్ళారు.

మహబూబ్‌నగర్ జిల్లాపరిషత్తు

మహబూబ్‌నగర్, డిసెంబర్ 10

అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నిక అనంతరం, మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్తు ప్రథమ సమావేశం గత ఆదివారం నాడు కోర్టు హాలులో శ్రీ కె. రామచంద్రారెడ్డి గారి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వివిధ స్థాయిల సంఘాలకు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఢిల్లీలో జరిగే వ్యవసాయ ప్రదర్శనానికి 20 మంది ప్రతినిధుల పేర్లను సూచించవలసిందిగా పరిషత్తు కార్యదర్శి పి. రాజగోపాలరావు సూచనను గూడా పరిశీలించారు. ఈ తొలి సమావేశాన్ని తిలకించడానికి జిల్లాలోని పలువురు పంచాయతీ అధ్యక్షులు వచ్చారు.

కాచీగూడా మండల కాంగ్రెస్

హైద్రాబాద్, డిసెంబర్ 11

కాచీగూడ మండల కాంగ్రెస్ కార్యవర్గం ఎన్నికలు బుధవారం తుల్జాభవనంలో జరిగాయి. శ్రీయుతులు ప్రేమరాజ్ యాదవ్ అధ్యక్షులు, మహమ్మద్ హైదర్ ఉపాధ్యక్షులు, పి. బలరామ్ కార్యదర్శి, కె. వీరయ్య కోశాధికారిగా ఎన్నికయ్యారు వీరు గాక నలుగురు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

ముషీరాబాద్ మండలం

ముషీరాబాద్ మండల కాంగ్రెస్ కమిటీ ఎన్నికలు శ్రీ గంటి లక్ష్మీనారాయణగారి అధ్వర్యాన జరిగాయి.

అధ్యక్షులు: శ్రీ టి. వెంకట్రామయ్య జోషి, ఉపాధ్యక్షులు: శ్రీ వి. సోమలింగం, కార్యదర్శి: శ్రీ పి. బలవంతరెడ్డి, కోశాధికారి: శ్రీ పి.యస్ స్వామిగారలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

అంతప్పగూడ పంచాయతీ ప్రారంభోత్సవం

హైద్రాబాద్, డిసెంబర్ 9

చేవెళ్ల తాలూకా అంతప్పగూడ గ్రామ పంచాయితీ కార్యాలయ ప్రారంభోత్సవం జరిగింది. సభకు బ్లాకు సమితి అధ్యక్షులు శ్రీ కిషన్‌రావు అధ్యక్షత వహించారు సమితి ఉపాధ్యక్షులు శ్రీ కొండలరావు, బ్లాక్ ఆఫీసర్ జనార్దన్ రెడ్డి, ఇంకా పలువురు సభలో ప్రసంగించారు. సభకు వెయ్యి మంది ప్రజలు హాజరయ్యారు పంచాయతీ అధ్యక్షులు శ్రీ పాటా రెడ్డి వందన సమర్పణతో సభ ముగిసింది.

ఉరవడులు

కొత్తూరు సీతయ్య గుప్త

ఉస్మాన్ గంజ్, హైద్రాబాద్ ఆం.ప్ర.
ఫోన్: నెం 4255
శుక్రవారం, 11-12-59

సన్న బియ్యము	74-0-0	76-0-0
దొడ్డుబియ్యము	54-0-0	56-0-0
అక్కుల్లు బి.	53-0-0	57-0-0
19 నెం. బియ్యము	56-0-0	61-0-0
గొట్టె బియ్యము	51-0-0	52-0-0
తెల్ల జొన్నలు	50-8-0	52-0-0
చట్టి ,,	42-0-0	43-0-0
పచ్చ ,,	39-12-0	40-8-0
పసుపు	90-0-0	115-0-0
కందులు	54-0-0	55-0-0
ఎర్ర కందులు చి.	49-0-0	49-0-0
పెసలు	49-0-0	50-6-0
మినుములు	48-0-0	51-0-0
శనగలు	43-0-0	
ఉలవలు తె.	82-0-0	84-0-0
నెల్లము	56-0-0	72-0-0
మిర్చి	180-0-0	270-0-0
వంతపండు	160-0-0	201-0-0
ఉల్లిగడ్డ	16-0-0	24-0-0
గోధుమలు	80-0-0	92-0-0
ఎర్ర గోధుమలు	74-0-0	75-0-0
నువ్వులు	90-0-0	107-0-0
ఇలాతిపలుకు చి.	64-12-0	66-0-0
ఇలాతిపలుకు పె.	86-0-0	...
పత్తిగింజలు	38-0-0	40-0-0
నూనె	17-8-0	...
కందిపప్పు పె.	78-0-0	88-0-0
కందిపప్పు చి.	69-0-0	76-0-0
మినప పప్పు	70-0-0	72-0-0
పెసర పప్పు	69-0-0	72-0-0
శనగ పప్పు	46-8-0	49-0-0
సిరిశనగ పప్పు	80-0-0	80-0-0
ధనియాలు	120-0-0	142-8-0
ఇలాతిశాయ	59-0-0	64-0-0

దెబ్బడ భూమయ్య నారాయణ

వెండి, బంగారం నగల వర్తకులు
సిద్ధిఅంబర్ బజార్, హైద్రాబాద్—ద.

తేజాపు బంగారం	128-75
కిసాన్ మార్క్ విత్తలు	124-00
వెండి తు. 100 కి	207-00
వెండి తు. 1 కి	2-09
సవరన్	81-00

సూర్యాపేట సమితి ప్రారంభోత్సవం

సూర్యాపేట, డిసెంబర్ 10

సూర్యాపేట పంచాయతీ సమితికి, గత ఆదివారం వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు జ్యోతిని వెలిగించడం ద్వారా, ప్రారంభోత్సవం చేశారు. సభకు నల్లగొండ జిల్లా కలెక్టర్ శ్రీ శ్రవణకుమార్ అధ్యక్షత వహించారు. సమితి అధ్యక్షులు శ్రీ రాజేశ్వరరావు మంత్రికి, కలెక్టర్‌కు స్వాగతం చెప్పారు.

ఇంత కాలం ప్రజాభివృద్ధి కార్యక్రమాలకు మంజూరైన డబ్బు సక్రమంగా వినియోగం కాలేదనీ, అందువల్లనే పంచాయతీల ద్వారా అభివృద్ధి నిధులను ప్రజల చేతికే యిచ్చి, వారి వారి అభివృద్ధి కార్యక్రమాలను వారే నిర్వహించుకొనేందుకు వీలుగా, అధికార వికేంద్రీకరణ పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని మంత్రిగారన్నారు. వ్యవసాయ రంగంలో రైతులు, కూలీలు సుహృద్భావంతో, పరస్పర సహకారంతో పని చేసుకోవాలన్నారు. జిల్లా పరిషత్తు అధ్యక్షులు, జి. అనంతరెడ్డి, శంకరరావు, వి ఆర్. రెడ్డిగారలు గూడా సభలో ప్రసంగించారు. మట్టారెడ్డి వందన సమర్పణతో సభ ముగిసింది.

జానకంపేట పంచాయతీ

నిజామాబాద్, డిసెంబర్ 10

ఆర్మూరు తాలూకా జానకంపేట పంచాయతీ కార్యాలయ ప్రారంభోత్సవాన్ని పంచాయతీ ఆఫీసర్ శ్రీ టి. నారాయణాచారి జరిపారు. సభకు శ్రీ టి. బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు. పంచాయతీల ప్రాముఖ్యాన్ని గూర్చి శ్రీ అంబదాస్‌రావుగారు ఉపన్యసించారు. పంచాయతీ అధ్యక్షులు శ్రీ జనార్దన్ రెడ్డి వందన సమర్పణతో సభ ముగిసింది.



నిజామాబాద్ పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ నర్సింగరావు

భిన్న సంస్కృతీ నాగరికతల సమ్మేళన హైద్రాబాద్ నగర విశిష్టతకు రాజాజీ ప్రశంస

హైద్రాబాద్, డిసెంబర్ 11

విభిన్న నాగరికతా, సంస్కృతుల సమ్మేళనకు చిహ్నంగా హైద్రాబాద్ నగరం చిరకాలం వర్ధిల్లాలనే ఆశను రాజాజీ వెల్లడించారు. ఎలాంటి రాజకీయమైన మార్పులు, పరిణామాలు సంభవించినా, వివిధ సంస్కృతుల సమ్మేళనకు చిహ్నంగా హైద్రాబాద్ వర్ధిల్లాలని, స్వతంత్రపార్టీ అధ్యర్యాన ప్రకాష్ గిర్జీ కోటీలో జరిగిన బహిరంగ సభలో రాజాజీ అన్నారు. దేశంలో కులాలు, మతాలు, భాషల విషయంగా, కావలసినన్ని తగాదాలు, ఘర్షణలు జరిగి, తలకాయలు బొప్పెలు కట్టినాయి. ఇక ఆ సంబంధమైన ఆలోచనలను, ఇతర తగాదాలను ఆవలకు నెట్టి "ఆర్థిక సమ్యల"పై దృష్టిని కేంద్రీకరించాలనీ, అట్లు కేంద్రీకరించి నపుడే "మంచి ప్రభుత్వం" ఏర్పడగలదనీ రాజాజీ అన్నారు.

ఆంధ్ర నాటక పరిషత్తు వార్షిక మహాసభలు

గుడివాడ, డిసెంబర్ 11

ఆంధ్ర నాటక కళా పరిషత్తు 21 వ వార్షిక మహాసభలు తణుకులో జనవరి 20, 21, 22, 23 తేదీలలో జరుపుటకు సన్నాహాలు జరుగుతున్నాయి. మహాసభల సందర్భంలో జరిగే నాటికా, నాటక ప్రదర్శన పోటీలలో పాల్గొనటానికి ఆంధ్ర, ఆంధ్రేతర ప్రాంతాల నుండి 80 సమాజాలు, 52 నాటకాలు, 49 నాటికలు ప్రదర్శించేందుకు దరఖాస్తులు పంపారు. జానపద, రాధ, పౌరాణికనాటకానికి 44 దరఖాస్తులు వచ్చినవి. దరఖాస్తుల ప్రాథమిక పరిశీలన, ఇతర పూర్వ రంగ కలాపమంతా చురుకుగా సాగుతున్నది.

మహా సభలకు మైసూర్ గవర్నర్ శ్రీ జయచామరాజ ఒడయార్, భారత ఉప రాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణన్, ప్రభృతులు ఆహ్వానింపబడు తున్నారు. విశేష కార్యక్రమాలు ఏర్పాటు చేయబడు తున్నాయి.

లారీ ప్రమాదంలో ఒకని మరణం

హైద్రాబాద్, డిసెంబర్ 11

నిన్న ఉదయం టోలిచౌకీ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో బాలయ్య అనేవాళ్ళు పగలగొట్టే మనిషి మరణించాడు. బాలయ్య అనే ఆయన తన మిత్రుడు పోచయ్యతో సైకిలుమీద ఎక్కించుకొని పనిలోకి రాతిబావులీ రోడ్డున వెళ్తుండగా, ఎదురుగా లారీవచ్చి మీదపడగా బాలయ్యమరణించాడు. పోచయ్య దెబ్బలతో ఆసుపత్రి చేరాడు. లారీ డ్రయివర్ అబ్దుల్ ఘనీని పోలీసులు అరెస్టు చేసి, నిర్లక్ష్యపు తొందర పాటు డ్రయివింగు వల్ల మరణానికి దారి తీశాడని శిక్షాస్మృతి 304 సెక్షన్ క్రింద కేసు రిజిస్టర్ చేశారు.

అప్పుల బాధ పడలేక ఆత్మ హత్య

హైద్రాబాద్, డిసెంబర్ 11

తలకు మించిన అప్పుల బాధ కాగా, అప్పుల వారి ఒత్తిడి యెక్కువై, అప్పు తీర్చే మార్గాంతరం లేక, మల్లయ్య అనే మున్సిపల్ పని వాడు ఆత్మ హత్య చేసుకున్నాడట.

టప్పా బాబుజ్రా స్మశాన వాటికలో ఉరి బోసుకొని ఒక చెట్టుకు వ్రేలాడ కట్టుకొని, మల్లయ్య ప్రాణం తీసుకున్నాడు. సిటీ పోలీసులు పంచాయతీ జరిపి, ఆత్మ హత్య వల్ల మరణించినట్లు నిర్ణయించారు.

లండన్, డిసెంబర్ 10

రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ 75 వ జన్మదినోత్సవం సందర్భంగా ఆయనకు ఆయురారోగ్యాలను కోరుతూ రష్యా అధ్యక్షుడు వరోషిలోవ్ ఒక సందేశం పంపినట్టు టాస్ వార్తా సంస్థ నేడు ప్రకటించినది.

1960 అందమైన క్యాలెండరు

ఉచితం! ఉచితం!!

ప్రతి ఒక క్వీన్స్ గ్రైప్ వాటర్ సీసాతో

పెద్ద సైజు క్వీన్స్ నల్ల పళ్ళపొడి సీసాతో

సోల్ ఏజంట్లు:
భోగీలాల్ ప్రేమ్‌చంద్ అండ్ కో, బొంబాయి-2

ఏజంట్:
పూరన్‌దాస్ రాంఛోడ్‌దాస్ & సన్స్, గుల్జార్ హౌజ్, హైద్రాబాద్
స్టాకిస్ట్: ఎల్. చిమన్‌లాల్, మెహబూబ్ గంజ్, హైదరాబాద్.

దగ్గవద్దు!

జెఫ్‌రాల్ సేవించండి ఇది తక్షణం నివారించును

'ZEPHROL'

జెఫ్‌రాల్ కాఫ్ సిరప్

నిర్మాతలు: మే అండ్ బేకర్ లిమిటెడ్
డిస్ట్రిబ్యూటర్స్: మే అండ్ బేకర్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
బొంబాయి • కలకత్తా • గౌహతి • మద్రాసు • న్యూ ఢిల్లీ

నడువుట ఎక్కువ ఆరోగ్యముగనుండి, ఎక్కువ పాలు ఇచ్చుటకు



సూపర్-మిండిఫ్

ఇంటివద్దనే మాత్రం కంపెనీ వారికి కలదు కైపను.

టినోపాల్ మెరిసే తెల్లబట్టలకోసం



SSTA'S-SG-81

స్నేహపూర్వక ఆదరణ...

మీ స్నేహితాన్ని చిరార్థముగా చేయటానికి ఒక అపూర్వమైన బహుమానం!

మంగారాం వారి



జె.బి. గ్లూకోస్ బిస్కెట్లు

జె.బి.మంగారాం & కో.,
గ్వాలియర్ — హైద్రాబాద్. ఎ.పి.

పోలీస్ కాల్పులలో 11 మంది ఆఫ్రికన్ల మరణం

విండోక్, డిసెంబర్ 11

రాళ్ళు రువ్వటానికి పూనుకొన్న ప్రజలపై పోలీసులు, సైనికులు కాల్పులు జరిపిన ఫలితంగా 11 మంది ఆఫ్రికన్లు మరణించారు 30 మంది గాయపడ్డారు నైరుతి ఆఫ్రికా రాజధానీ నగరమైన ఇక్కడ ఒక లారీ బీర్ హాల్ ముందు నుంచి వెడుతుండగా అల్లిరి ప్రారంభమైనట్టు చెప్పబడుతున్నది.

మేనేజింగ్ డైరెక్టర్ (చీఫ్ ఏజంటు)

ది ఆంధ్ర బ్యాంక్ లిమిటెడ్

హైద్రాబాద్

శ్రీ ఆర్. శేషగిరిరావుగారు

ఇట్లు వ్రాయుచున్నారు:

నేను నా భార్యకొరకు కంటి అద్దములుచేయించు అవసరము కలిగినది. డాక్టరుగారి మర్యాద మరియు అనుభవము నన్ను ముగ్ధుని చేసినవి. నేను వారి కార్యాలయము చూడగా సాగరికతమూర్తీభవించి, అధునాతన యంత్రసామగ్రి అమరి అన్ని సౌకర్యములచేనొప్పుచుండెను. వారిపోరూం "ఎనతా ఆప్టీక్స్" నిజాంపాహిరోడ్డున హైద్రాబాద్, సికింద్రాబాద్‌లలో తనకుతానే సాటి యనునట్లు కలదు. ప్రత్యేకముగా స్త్రీలకు మంచిసౌకర్యము కలదు. అనుభవజ్ఞుడైన డాక్టరుగారు తన నైపుణ్యము వల్ల ఏ ఏ వస్తువులు ఏ ఏ ప్రకారము అమర్చవలెనో ఆయా తరగతుల ప్రకారం విభజించినందున అవసరము గల వారలకు చాలా సౌఖ్యము కలిగెను.

(సం) 12-7-58

కేరళ కమ్యూనిస్టు కాంగ్రెస్ కొట్లాట

ఏడుగురికి గాయాలు

కొట్టాయం, డిసెంబర్ 10

కొట్టాయంకు దగ్గరలోని తెల్లూకంలో గత రాత్రి కమ్యూనిస్టు, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య కొట్లాట జరగ్గా ఏడుగురికి దెబ్బలు తగినట్లు పోలీసు అధికారుల ద్వారా తెలిసింది.

ఒక ఎన్నికల సమావేశం నుంచి తిరిగి వెళ్తూ కమ్యూనిస్టులు, అదే ప్రాంతంలో ఎన్నికల ప్రచారం సాగిస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలను చూచారు. దానిపై ఇరు వర్గాల మధ్య మాటా మాటా పెరిగి కొట్లాటకు దారితీసింది. ఘర్షణలో ప్రమాదకరమైన ఆయుధాలు గూడా ఉపయోగింపబడినాయి.

దెబ్బలు తగిలిన వారు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. పోలీసులు రెండు కేసులు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నారు.

మద్రాసు అసెంబ్లీలో మున్నేత్ర కజగం సభ్యుల ధోరణి

కాంగ్రెస్ సభ్యుని హక్కుల తీర్మానం

మద్రాస్, డిసెంబర్ 11

ప్రతి పక్షాలలో ఒకటైన ద్రవిడ మున్నేత్ర కజగం సభ్యులు, గత ఐదవ తేదీన గవర్నర్ ప్రసంగం సందర్భంలో ఉభయ శాసనసభల సమావేశాన్ని ఇష్టాపూర్వకంగా బహిష్కరించటం సభా హక్కులకు భంగకరమంటూ మద్రాసు అసెంబ్లీలో కాంగ్రెస్ సభ్యుడు లజార్ ఒక తీర్మానానికి నోటీసు ఇచ్చారు. ప్రస్తుత సమావేశంలో కజగం సభ్యుల ప్రసంగాల ధోరణి పార్లమెంటరీ నిబంధనలకు భంగకరమని ఆయన వాదించారు.

ప్రధాని ప్రసంగం

(1 వ పేజీ తరువాయి)

చనాలైనా ఉరులలోనూ, క్రియలలోనూ వివిధ దేశాల ప్రజల మధ్య విభిన్నత్వం కన్పించినా మానవాళి అభివృద్ధి, సేవ మొదలైన లక్ష్యాలు అన్ని దేశాల ప్రజలలోనూ సామాన్యంగా కన్పిస్తాయని ఆయన అన్నారు

అమెరికా అధ్యక్షుని రాకను ప్రస్తావించి ఆయన రాక అక్కడివారి ప్రజల మనస్సులలో మధురస్మృతిని కల్గించిందనీ మనకూ ప్రపంచ ప్రజలకూ ఆయన పర్యటన శుభప్రదంగా పరిణమిస్తుందనీ తాను ఆశిస్తున్నాననీ ప్రధాని అన్నారు.

ఉత్తమ వ్యక్తులు ఉత్తమ కృషిలో కలిసినందువల్ల ఈ సమయం చాలా పవిత్రమైనదని అన్నారు. భారత దేశం పూర్వవిధానాలనే అనుసరిస్తున్నప్పటికీ భవిష్యత్తు విషయం కూడా ఆలోచిస్తున్నదనీ, పరిశ్రమలు, శాస్త్ర విజ్ఞానం వంటి విషయాలలోని లోటును భర్తీ చేసుకొనాలని కోరుతున్నదనీ ఆయన అన్నారు శాస్త్రీయ విధానాలు ఎంత గామార్పు చెందినా భూమాతలో మార్పు ఉండదనీ, అనాది నుంచీ అనేక వేల సంవత్సరాలు మనను పోషించినది భూమాతే నన్న విషయాన్ని విస్మరించి యంత్రాలలో పూర్తిగా మునిగి పోరాదనీ ఆయన అన్నారు

ప్రస్తుత ప్రదర్శనం భారతీయుల ప్రధాన వృత్తినే కాక విభిన్న వైఖరులు గలిగి సుదూర ప్రదేశాలలో ఉండే వివిధ దేశాల మధ్య సహకారాన్ని కూడా చూపుతున్నదని ఆయన అన్నారు. చారిత్రక ఫలితాలను భారతీయులు సాధారణంగా విస్మరించరనీ, కాని అభివృద్ధికి ఆటంక కరంగా ఇది ఉంటే తప్పక విస్మరించాలనీ ఆయన అన్నారు.

సందేశాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 11

ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనం విజయవంతం కావాలని వివిధ దేశాల నుంచి ప్రముఖులు శుభాకాంక్షలు పంపారు.

రష్యా ప్రధాని శ్రీ కృశ్చేవ్, వైస్రీస్ రిపబ్లిక్ అధ్యక్షుడు టీపాటీ కూడా సందేశాలు పంపించారు

హోం మంత్రి పర్యటన

హోం శాఖా మంత్రి శ్రీ నందుమూరి నరసింగరావుగారి ఇటీవల ప్రకటింపబడిన పర్యటన కార్యక్రమంలో కొద్ది మార్పుచేయబడింది దీని ప్రకారం ఆయన డిసెంబర్ 12 వ తేదీ రాత్రి 10-15 గం. లకు బయలుదేరి అనంతపురం, ధర్మవరం, కల్యాణదుర్గం, రాయదుర్గం, శ్రీ ధగట్టలకు వెడతారు. డిసెంబర్ 16 వ తేదీ ఉ॥ 5-11 గంటలకు హైద్రాబాద్ తిరిగి వస్తారు.

ఆంధ్రప్రదేశ్ లైబ్రరీల బిల్లు

అసెంబ్లీలో ఆమోదం

హైద్రాబాద్, డిసెంబర్ 11

ఆంధ్ర- తెలంగాణా ప్రాంతాలలో వేర్వేరుగా అమలులో వుంటున్న గ్రంథాలయాల చట్టాల స్థానే ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయాల బిల్లును నేడు అసెంబ్లీ ఆమోదించినది.

స్వతంత్ర సభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య తెచ్చిన 16 సవరణలను, ప్రభుత్వం ప్రతిపాదించిన వేరొక సవరణను సభ ఆమోదించింది. శ్రీ గోపాలకృష్ణయ్యగారు మొత్తం 38 సవరణలకు నోటీసు యిచ్చారు. కాని మిగతావాటిపై వారు పట్టుపట్టలేదు

ప్రభుత్వ సవరణ పేరుమార్పుకు సంబంధించింది. స్టేట్ లైబ్రరీ అధారటీ బదులు స్టేట్ లైబ్రరీ కౌన్సిల్ అని పేరు మార్చారు. అసెంబ్లీ కౌన్సిల్ సభ్యులకు లైబ్రరీ కౌన్సిల్ అధిక ప్రాతినిధ్యం కల్గించేందుకు, స్థానిక సంస్థలు, సహకార సంఘాల లైబ్రరీలకుగూడా లైబ్రరీ కౌన్సిల్ ప్రాతినిధ్యం వుండాలనే సవరణను ప్రభుత్వం ఆమోదించింది.

లైబ్రరీ సెస్సును అర్ధణా నుంచి 4 నయాపైసలకు పెంచుతూ వేరొక సవరణ ఆమోదించబడినది. ఈ విధంగా ప్రభుత్వానికి, అదనంగా లైబ్రరీలకు సహాయం చేసేందుకు 125 వేల రూపాయల రాబడి లభిస్తుంది.

దేవాలయాలు లాంటి బహిరంగ ప్రదేశాలలో జంతువుల, పక్షుల బలిని నేరంగా పరిగణించే శాసనాన్ని తెలంగాణాకు అనువర్తింప జేయ వెంచిన బిల్లును ప్రజాభిప్రాయ సేకరణకు పంపాలని అసెంబ్లీ నిశ్చయించినది

మద్రాసు ఎస్టేట్ భూముల శిస్తులు తగ్గింపు చట్టానికి ఆంధ్రప్రదేశ్ సవరణ బిల్లుపై సెలెక్టు కమిటీ నివేదిక ప్రవేశపెట్టబడగా, రిపోర్టు తెలుగు ప్రతులు కావాలని పలువురు సభ్యులు కోరారు. దానిపై సెలెక్టు కమిటీ నివేదిక పరిశీలనను వచ్చే మంగళవారం నాటి వాయిదా వేస్తూ, ఆ నాటికి సభ్యులకు సెలెక్టు కమిటీ నివేదిక తెలుగు ప్రతులు అందించాలని స్పీకర్ కాళేశ్వరరావు ఆదేశించారు.

గ్రామ పంచాయతీ ఎన్నికలలో లోపాలు

అసెంబ్లీలో వాయిదా తీర్మానం త్రోసివేత

హైద్రాబాద్, డిసెంబర్ 11

గ్రామ పంచాయతీ ఎన్నికలలో లోపాలను గూర్చి అసెంబ్లీ చర్చ జరిపినందువల్ల ప్రయోజనం ఉండదని స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు నేడు అన్నారు.

రాష్ట్రంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలలో లోపాలకు సంబంధించి స్వతంత్ర పార్టీ సభ్యుడు శ్రీ గౌతు లచ్చన్న ప్రతిపాదించ దలచిన తీర్మానాన్ని త్రోసివేసిన సందర్భంలో శ్రీ కాళేశ్వరరావు పై విధంగా అన్నారు.

అనుబంధ గ్రాంట్లపై చర్చ జరిగినప్పుడో, మరో సముచితసందర్భంలోనో ఇందుకు సంబంధించిన ప్రస్తావన చేయవచ్చునని స్పీకర్ సలహా ఇచ్చారు.

తెలంగాణా ప్రాంతంలో ఖరీఫ్ పంటలు దెబ్బ తిన్న ఫలితంగా ఏర్పడిన పరిస్థితి చర్చించాలని శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు (కమ్యూనిస్టు) ప్రతిపాదించిన తీర్మానాన్ని కూడా స్పీకర్ త్రోసి పుచ్చారు. ఇతర ప్రాంతాలలో పంటలు దెబ్బ తిన్న విషయమై మరికొన్ని వాయిదా తీర్మానాలు కూడా వచ్చాయనీ, సభను చర్చ కోసం వాయిదా వేసే బదులు, ఇందుకుగాను, వేరే కొంత వ్యవధిని కేటాయించవచ్చుననీ, తేదీ సమయాలను సభ వ్యవహారాల సంఘం నిర్ణయిస్తుందనీ ఆయన అన్నారు.

దక్షిణాఫ్రికాలో భారతీయుల సమస్య

ఇండియా, పాకిస్తాన్‌తో చర్చలు జరపాలని జనరల్ అసెంబ్లీ విజ్ఞప్తి

ఐక్యరాజ్యసమితి, డిసెంబర్ 10

దక్షిణాఫ్రికాలో భారత జాతీయుల సమస్యను పరిష్కరించటానికి ఇండియా, పాకిస్తాన్ రాజ్యాలతో సంప్రదింపులు ప్రారంభించాలని జనరల్ అసెంబ్లీ నేడు దక్షిణాఫ్రికా ప్రభుత్వాన్ని కోరినది.

ఈ విజ్ఞప్తిని కలిగిఉన్న తీర్మానం 66 ఓట్లు అనుకూలంగా రాగా ఆమోదింపబడినది. తీర్మానాన్ని ఎవ్వరూ వ్యతిరేకించలేదు. 12 దేశాలు తటస్థంగా ఉండిపోయాయి. నాలుగు దేశాల ప్రతినిధులు హాజరు కాలేదు. ఓటింగ్ జరిగే ముందు దక్షిణాఫ్రికా ప్రతినిధులు సభనుంచి వెళ్లిపోయారు.

ఈ వ్యవహారం అంతరంగిక మైనదనీ దీనిపై పరిశీలన జరపటానికి ఐక్యరాజ్య సమితికి అధికారం లేదని దక్షిణాఫ్రికా వాదం.

యుద్ధాలు ఆత్మహత్యా సదృశం

ఐసెన్‌హోవర్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 11

అంతర్జాతీయ రంగంలో చట్టబద్ధమైన పరిపాలనను నెలకొల్పవలసిన అవశ్యకతను ఉద్ఘాటించి, అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ నేడు ఆత్మహత్యా సదృశమైన యుద్ధ ప్రయత్నాలకు స్వస్తి చెప్పాలని విజ్ఞప్తి చేశారు.

ఢిల్లీ విశ్వవిద్యాలయం ప్రత్యేక స్నాతక సభలో ఛాన్సలర్ డాక్టర్ రాధాకృష్ణ గౌరవ పట్టాన్ని ప్రదానం చేసిన సందర్భంలో ప్రసంగిస్తూ ఐసెన్‌హోవర్ పై విధంగా అన్నారు.

విద్యాలయాలలో సత్యం, మేధాశక్తులు గర్భితంగా ఉన్నాయనీ, అజ్ఞానం తొలగించ బడుతుందనీ, అందువల్ల ఈ విజ్ఞాన కేంద్రాలలో యువకులు అధికంగా చేరాలనీ ఆయన అన్నారు.

ఈ కార్యక్రమం విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ వి.కె.ఆర్.వి. రావు గుర్తించిన ఒక శ్లోకాన్ని పఠించడంతో ప్రారంభమైనది. ఐసెన్‌హోవర్‌ను పరిచయం చేస్తూ ఆయన శాంతిని అన్వేషించే యాత్రికుడనీ, ప్రపంచ అభివృద్ధికి కృషిచేసే వ్యక్తిఅనీ, భారతీయులకు ఆప్తమిత్రుడనీ డాక్టర్ రావు వర్ణించారు. ద్వితీయ ప్రపంచ సంగ్రామంలో సేనానిగా ఆయన యుద్ధం చేశారనీ, ఇప్పుడు రాజకీయ వేత్తగా యుద్ధావ కాశాల నిర్మూలనకు పూను కున్నారనీ శ్రీ రావు వర్ణించారు

ఐసెన్ హోవర్ నేడు అమెరికా రాయబార కార్యాలయంలోని ఉద్యోగుల నుద్దేశించి ప్రసంగించిన తరువాత విశ్వవిద్యాలయానికి వచ్చారు.

కరంసింగ్ పట్ల ప్రవర్తన

(1 వ పేజీ తరువాయి)

తిండి కూడా పెట్టలేదనీ పత్రికలలో వార్తల వల్ల తెలిసినదని ఆయన అన్నారు

రాజ్య సభలో శ్రీ అక్బర్ అలీఖాన్ (కాంగ్రెస్-ఆంధ్ర) వైస్రీస్ ప్రవర్తనను గూర్చి సభ దృష్టికి తీసుకుని వచ్చారు. పత్రికలలో కరంసింగ్ పట్ల ప్రవర్తనను గూర్చిన వార్తలు తీవ్రంగా ఆందోళన కలిగించాయని ఆయన అన్నారు.

నిబంధనల ప్రకారం ఒక తీర్మానాన్ని రూపొందిస్తే ఈ విషయాన్ని పరిశీలించ గలమని సభ ఉపాధ్యక్షుడు శ్రీ కృష్ణమూర్తిరావు సభ్యునికి సలహా ఇచ్చారు.

సైనిక సహాయం

(1 వ పేజీ తరువాయి)

తులలో అలాటి వాగ్దానాన్ని నేను కోరదలచుకోలేదు."

ఆయన ఇంకా ఇలా అన్నారు: "అమెరికా స్నేహ భావంనాకు తెలుసు. కాని వాగ్దానం కోరటం ఒకరకమైన సైనిక ఒప్పందం కుదుర్చు కోవటం లాటిదన్నమాట. అలాటి పని చేయ కూడదని నా అభిప్రాయం."

ఇండియా, చైనా సరిహద్దు వివాదంలో అమెరికా ఏం చేయగల్గుతుందని మీరు భావిస్తున్నారు అని ప్రశ్నించగా శ్రీ నెహ్రూ ఇలా అన్నారు. అమెరికా ప్రత్యక్షంగా ఏం చేయగల్గుతుందనే విషయం నేను చెప్పలేను. ఎందుకంటే పరిష్కార మార్గాలను కనిపెట్ట వలసింది వివాదంతో సంబంధం ఉన్న దేశాలేగనక.

"కొన్ని సార్లు మూడవ వ్యక్తి జోక్యం—అమెరికాలాటి ముఖ్యమైన వ్యక్తి అయినా సరే—వల్ల సమస్య క్లిష్టమై పోవటానికి, ఇతర సమస్యలు వచ్చి కలవటానికి అవకాశంఉంటుంది."

విలేఖరి: కమ్యూనిజాన్ని నిరోధించటానికి ఆసియా దేశాలకు సైనిక సహాయం ఇచ్చినందుకు మీరు అమెరికాను విమర్శించారు. ఇప్పటికీ ఆ విషయంపై మీ దృక్పథం అదేనా?

శ్రీ నెహ్రూ: "పాకిస్తాన్‌కు సైనిక సహాయాన్ని ఇవ్వటాన్ని నేను విమర్శించాను. ఇతర దేశాలకు సంబంధించినంత వరకు మా వైఖరి ఏమిటంటే ఒక దేశం పూర్తిగా బలహీనమైనది అయినట్టయితే ఇలాటి సైనిక సహాయంవల్ల లాభం ఏమీ ఉండదు. పైగా ప్రతివాడు సైనిక సహాయాన్ని కోరుతాడు గనుక ఆదేశాలను మరింత ప్రమాదకర స్థితిలోకి లాగటం అవుతుంది."

ఆసియా సమస్యలు సైనికసహాయం వల్ల పరిష్కారం కాజాలవని, ఇతోధిక ఆర్థిక సహాయం అవసరమని శ్రీ నెహ్రూ అన్నారు.

అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌తో కాశ్మీర్ సమస్యపై చర్చ జరిపారని చెప్పి, ఈ సమస్య పరిష్కారానికి మధ్యవర్తిగా ఆయన పలుకుబడిని ఉపయోగించుటానికి సిద్ధమేనా అని విలేఖరి ప్రశ్నించారు

శ్రీ నెహ్రూ ఇలా సమాధానమిచ్చారు: "కాశ్మీర్ వ్యవహారం 11 సంవత్సరాల నుంచి అలా ఉంది. అన్ని రకాల మధ్య వర్తిత్వాలు జరిగాయి కాని అట్టే లాభం లేకపోయింది.

"ఈసమస్యనుపరిష్కరించుకోవలసింది ముఖ్యంగా ఈ రెండు దేశాలే. మిత్రుల నుంచి సలహాను స్వీకరించడానికి ఎప్పుడూ సిద్ధమే. కాని ఈ మధ్యవర్తిత్వాలనబడే వాటి వల్ల ప్రయోజనం ఉండదు. అధ్యక్షుడు ఐసెన్‌హోవర్‌పై నేను ఆ భారాన్ని మోపదలచుకోలేదు".

ఎన్.డి.సి. వారి ఈ వార్తాచిత్రంలో కొన్ని భాగాలు నిన్ననే విమానంలో ఇక్కడికి పంపించబడినవి. ఈ చిత్రంలో కరాచీ, కాబూల్, న్యూఢిల్లీ నగరాలలో ఐసెన్‌హోవర్‌కు ఇవ్వబడిన స్వాగతం దృశ్యాలు ఉన్నాయి.

Edited by K. S. Subrahmanyam, published by Smt. Sita, Yudhvir, and printed at the Janatha Trust Press, Gandhi Bhavan, Mukaramjahi Road, Hyderabad.

ఇండోనీషియాకు చైనా ఆక్షేపణ

పెకింగ్, డిసెంబర్ 11

ఇండోనీషియాలోని చైనీస్ పౌరుల భద్రతకు ముప్పు వాటిల్లినదనీ, పరిస్థితి సహించరానంత తీవ్రంగా పరిణమించినదనీ చైనా నేడు ఆరోపించినది.

ఇండోనీషియా ప్రభుత్వ విధానాన్ని ఆక్షేపిస్తూ చైనీస్ విదేశాంగ మంత్రి శ్రీ యి ఇండోనీషియా విదేశాంగ మంత్రికి ఒక లేఖ వ్రాసారు.

మైసూర్‌లో ప్రశాంతత

మైసూర్, డిసెంబర్ 11

మైసూర్‌లో పరిస్థితి ప్రశాంతంగా ఉన్నది.

కళాశాలలన్నీ మూసివేయ బడ్డాయి. విద్యార్థులు స్వస్థలాలకు వెళ్ళిపోయారు. డిసెంబర్ 20వ తేదీ వరకు పాఠశాలలన్నింటికీ కూడా సెలవులు ఇచ్చారు

అనంతర్ విశ్వవిద్యాలయ యువజనోత్సవ కార్యక్రమాలు యథావిధిగా జరుగుతున్నాయి

జాగ్రత్త చర్యగా పోలీసులు గస్తీ తిరుగుతున్నారు. బెంగుళూర్‌లో కూడా పరిస్థితి ప్రశాంతంగా ఉన్నది

తమిళనాడ్ పి.సి.సి. అధ్యక్షుడుగా అలగేశన్ ఎన్నిక

మద్రాస్, డిసెంబర్ 11

మాజీ కేంద్ర ఉపమంత్రి శ్రీ ఓ. వి. అలగేశన్ నేడు తమిళనాడ్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎన్నికైనారు.

ఆయన రెండేళ్ళ పాటు పదవిలో ఉంటారు. ఆయన ఎన్నిక ఏకగ్రీవంగా జరిగినది.

సమితిలో హంగేరీ ప్రతినిధి వర్గం

ఐక్యరాజ్యసమితి, న్యూయార్క్, డిసెంబర్ 11

హంగేరీ ప్రతినిధివర్గం అధికార పత్రాల విషయాన్ని వాయిదా వేయాలని జనరల్ అసెంబ్లీ తిరిగి ఈ సంవత్సరం నిర్ణయించినది.

రాష్ట్రంలో సహకార పరిశ్రమల వృద్ధి

హైద్రాబాద్, డిసెంబర్ 11

ఆంధ్రప్రదేశ్‌లో గత సంవత్సరం సహకార పారిశ్రామిక సంస్థలు త్వరిత గతిని అభివృద్ధి చెందినవి. గత సంవత్సరం నవంబర్ నెలలో 520 సంస్థలు మాత్రమే ఉండగా ఈ సంవత్సరం నవంబర్ నెల నాటికి అవి వెయ్యి వరకు అభివృద్ధి చెందాయి.

బొలారంలో విద్యార్థుల హర్తాళ్

హైద్రాబాద్, డిసెంబర్ 11

ఇద్దరు ఉపాధ్యాయులను ఉద్యోగంలోనుంచి తొలగించినందుకునిరసనగా బొలారంలోని సాధన మందిరానికి చెందిన సుమారు 180 మంది విద్యార్థులు నేడు రెండవ రోజు కూడా తరగతులకు వెళ్ళలేదు. హర్తాళ్ ప్రశాంతంగా సాగినది. ఎలాటి దుర్ఘటన జరగలేదు.

రాష్ట్రపతి విందులో ప్రసంగం

న్యూఢిల్లీ, డిసెంబర్ 10

అమెరికా, భారత దేశాలు రెండింటికీ, శాంతి స్వతంత్రాలలో పరిపూర్ణ విశ్వాసం ఉందనీ, ఉభయ దేశాల మైత్రి బలపడి, వృద్ధి పొంద గలదని తాము భావిస్తున్నామని భారత అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, అమెరికా అధ్యక్షుడుఐసెన్‌హోవర్‌లు నేడిక్కడ అన్నారు.

ఐసెన్‌హోవర్ గౌరవార్థం రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ చేసిన విందులో ఈ అభిప్రాయాలను ప్రకటించారు ఐసెన్‌హోవర్ పర్యటన భారత దేశ చరిత్రలోని ప్రముఖ ఘట్టంలో ఏర్పాటయిందనీ, ఈ పర్యటన వల్ల ఆయన ఆశించిన ఫలితాలు కలుగుతాయనీ తాను ఆశిస్తున్నాననీ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ అన్నారు.

4 వ దిగ్విజయ సంయుక్త వారం!

అతడొక కవి, గాయకుడు. కాని నిరుద్యోగి. ఆమె ఒక ఇంటి పనికత్తె శ్రమజీవి, సుగుణశీల. ఆమె సౌశీల్యం అతనిని ఆకర్షించింది. అతని అనురాగం ఆమె హృదయాన్ని హరించింది అదృష్టం ఆపడుచు జంటను వరించింది. ఆలుమగలుగా అన్యోన్యంగా వారిజీవితం ప్రారంభమైంది. అంతలోనే అనుమాన పిశాచం అతడ్ని ఆవరించింది. ఆపైన వచ్చిన ఆ సంసారంలో చిచ్చు రేగింది. ఇలా రసవత్తరంగా సాగిపోయిన కథతో, అడుగడుగునా ప్రేక్షకులను అలరింపజేసే మహోజ్వల సాంఘిక చిత్రం.

ఎమ్. ఎ. వి. పిక్చర్స్ వారు

సగర్వముగ సమర్పించు మరొక సాంఘిక చిత్రం

ఆలుమగలు

తారాగణం: జగ్గయ్య, జానకి, గిరిజ, రమణారెడ్డి వగైరా

స్వతంత్ర పోరాటములో ఆంగ్లేయులకు సింహస్వప్నం అయిన ఆంధ్ర యోధుడు అల్లూరి సీతారామరాజు బుర్రకథ ఒక ప్రత్యేక ఆకర్షణ

పాటలు, మాటలు	సంగీతం	దర్శకుడు
ఆత్రేయ	మహదేవన్	కృష్ణారావు
కమల్	చిత్ర	రామా
హైదరాబాద్	సికింద్రాబాద్	వరంగల్

ఆటల సమయాలు: 2-30, 6-00, 9-30

[Trupix] — ప్రభాత్ పిక్చర్స్ రిలీజ్ —

నేడే చూడండి! నేడే చూడండి!!

సెసిల్ బి. డి మిల్లీ సమర్పించు

ది టెన్ కమాండ్‌మెంట్స్

టెక్నికలర్ — ప్యారమౌంట్ పిక్చర్ — విస్టావిజన్

చార్ల్‌టన్ హెస్టన్, యుల్ బ్రెనర్, ఏనీ బాక్స్‌టర్, ఎడ్వర్డ్ జి. రోబిన్‌సన్, యువెనీ డికార్లో, డేబ్రాపాగెట్, జోన్ డిరెక్

దర్శకత్వం: సెసిల్ బి. డి మిల్లీ

దీపక్ - హైదరాబాద్. ఫోన్ నెం: 2697

ఆటల సమయాలు: 5-00, 9-15.

ఆదివారము, సెలవు రోజులలో 10-30 గంటలకు ప్రత్యేక ఆట.

రేట్లు: బాక్స్ 3-50, రిజర్వ్డ్ 3-00, స్పెషల్ 2-50, మొదటి తరగతి 1-30, రెండవ తరగతి 0-78.

స్త్రీలకు: మొదటి తరగతి 1-80, రెండవ తరగతి 0-90.

ఎడ్వాన్స్ బుకింగ్ సమయములు 11 గంటల నుంచి 1 గంట వరకు.

కాంప్లిమెంటరీలు చెల్లవు

నేడే చూడండి!



సి.వి.ఆర్ ప్రొడక్షన్స్ వారి

పెళ్లిమీద పెళ్లి

నిర్మాత. దర్శకుడు

బి. విఠలాచార్య

సంగీతం: రాజన్. నాగేంద్ర ఛాయా: టి. కృష్ణమూర్తి

కృష్ణకుమారి, రమణమూర్తి, చలం, మీనాకుమారి. మిక్కిలినేని.

సాగర్	రాజేశ్వర్	మార్కండేయ
హైద్రాబాద్	సికింద్రాబాద్	వరంగల్

ఆటల సమయాలు: 2-30, 6-00, 9-30

[Trupix] —ఈస్ట్ ఇండియా రిలీజ్—

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

చిట్ టెండరు నోటీసు - గడువు పొడిగింపు

సికిందరాబాద్‌లోని కె.ఇ.ఎమ్. హాస్పిటల్‌లో ఇప్పుడున్న బెడ్ షీట్ పేషెంట్ క్లాకులకు మార్పులు చేయడంగాని, వేరే అదనంగా కలుపడంగాని చేయడానికి టెండర్లను తీసుకొనేటందుకు గడువును 10-12-1959 మధ్యాహ్నం 3-30 నుంచి 18-12-1959 మధ్యాహ్నం 3-30 వరకు పొడిగించ బడింది. టెండరు డాక్యుమెంట్లు 16-12-1959 వరకు విక్రయించబడును.

1. కాంట్రాక్టు మొత్తం: రు. 1,25,000/-
2. బయానా మొత్తం: రు. 3,125/-
3. టెండరు డాక్యుమెంటు ధర: రు. 12-24 న. పై.
4. పూర్తిచేయడానికి కాలపరిమితి: 6 మాసములు.

సూపరింటెండింగ్ ఇంజనీర్, పి.డబ్ల్యు.డి, హెడ్ క్వార్టర్స్ సర్కిల్, రెడిహిల్స్, హైదరాబాద్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము-టెండర్ నోటీస్

పబ్లిక్ వర్క్స్ శాఖ కంట్రాక్టర్ల వద్ద నుండి మరియు ప్రసిద్ధమయిన ఫర్ముల నుంచి ఈ దిగువ పేర్కొన్న పనులకు సీలు వేసిన టెండర్లు తీసుకొనబడును.

వ. నెం.	పని పేరు	బయానా సొమ్ము మొత్తం, చాలాను రూపమున మాత్రమే	కంట్రాక్టు కాలం	టెండరు ఫారంఖరీదు
	హైద్రాబాద్ సైఫాబాద్‌లో ఉన్న ఐ.జి.పి. ఆఫీసు వెనుక వైపున రెండు బ్లాకులు, రెండు బ్లాకులు, సర్కిల్ ఇనస్పెక్టర్స్ క్వార్టర్లు (పై అంతస్థు) మరియు సబ్‌ఇన్‌స్పెక్టర్ల క్వార్టర్లు (పై అంతస్థు) రెండు బ్లాకులు కట్టుటకు ఉజ్జాయింపు కంట్రాక్టు మొత్తం రూ. 1,69,100/-	రూ. 4,210/-	8 నెలలు	రూ. న. పై. 13-26

ఈ దిగువ సంతకం చేసిన అధికారిచే టెండర్ ఫారములు ది. 21-12-59 సా॥ 3-30 గం॥ వరకు తీసుకొనబడును. అదే తేదీన సా॥ 4 గంటలకు తెరువబడును. ది. 10-12-59 తేదీ నుంచి 17-12-59 వరకు టెండర్ ఫారములు, షెడ్యూలు రేట్లు, స్పెసిఫికేషన్స్‌తో సహా ఆఫీసు పని చేయు రోజులలో పైన ఉదహరించిన ఖరీదుకు అమ్మబడును. అడ్వాన్సు పన్ను, క్లియరెన్స్ సర్టిఫికేట్లు చూపగల కంట్రాక్టర్లు మాత్రమే టెండర్లు వేయవలెను. పై పని యు.డి యస్.యస్. పద్ధతిని అనుసరించి జరుగవలెను. అగ్రిమెంట్ బాండుపై సంతకం చేసిన తేదీ నుంచి పై పనిని 9 నెలలలోగా పూర్తి చేయ వలయును.

టి. వీరనాథ్‌రాయ్,

సూపరింటెండింగ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి, హెడ్ క్వార్టర్స్ సర్కిల్, హైద్రాబాద్-ద.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము-టెండర్ నోటీస్

పబ్లిక్ వర్క్స్‌శాఖ కంట్రాక్టర్ల వద్ద నుండి మరియు ప్రసిద్ధమైన ఫర్ముల నుండి ఈ దిగువ పనులకు సీలు వేసిన టెండర్లు తీసుకొనబడును.

నెం.	పని పేరు	కంట్రాక్టు మొత్తం ఉజ్జాయింపు	బయానా మొత్తం చాలాను రూపమున మాత్రమే	పని పూర్తి చేయు కాలము	టెండర్ ఫారం ఖరీదు
1)	హైద్రాబాద్ గోషామహాల్ వద్ద 3 బ్లాకులు హెడ్ కానిస్టేబుల్స్ క్వార్టర్లు రెండంతస్థులవి, ఒక్కొక్క బ్లాకులో 2 క్వార్టర్లు క్రింది భాగములోను, 2 క్వార్టర్లు మొదటి అంతస్థునందు కట్టుటకు గ్రూపు నం. (ఎ)	86,400/-	2160/-	6 నెలలు	రు. న పై. 10.26
2)	2 బ్లాకులు పోలీస్ కానిస్టేబుల్స్ క్వార్టర్లు రెండంతస్థులు, ఒక్కొక్క బ్లాకుకు 8 క్వార్టర్లు క్రింది భాగమున, 8 క్వార్టర్లు మొదటి అంతస్థునందు కట్టుటకు గ్రూపు నెం. బి.	1,27000/-	2540/-	8 నెలలు	13.26
3)	డిటో- డిటో గ్రూపు నెం. సి.	1,27000/-	2540/-	8 నెలలు	13.26

ది. 28-12-59 సాయంత్రం 3-30 గంటల వరకు టెండర్లు ఈ దిగువ సంతకము చేసిన అధికారిచే తీసుకొనబడును అదే తేదీ సాయంత్రం 4 గంటలకు టెండర్లు తెరువబడును. ది. 15-12-59 నుంచి ది. 21-12-59 వరకు ఆఫీసు పనిచేయు వేళల యందు టెండర్ ఫారములు, షెడ్యూల్ స్పెసిఫికేషన్స్‌తో సహా పైన ఉదహరించిన ఖరీదుకు అమ్మబడును. ఇన్‌కంటాక్స్, క్లియరెన్స్ సర్టిఫికేట్ చూపగల కంట్రాక్టర్లు మాత్రమే టెండర్లు వేయవలెను. పై పనులు యం. డి. యస్. యస్. పద్ధతిని అనుసరించి జరుగవలెను. అగ్రిమెంట్ బాండుపై సంతకము చేసిన తేదీ నుండి పై పనుల